

జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం అసిఫాబాద్
ములుగు | భూపాలపల్లి

శుక్రవారం
6 నవంబర్ 2026

పేజీలు - 12



గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక గుస్సాడి దండారి వేడుకలు

• జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మావల నవంబర్ 06 (జనం సాక్షి): ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు గుస్సాడి దండారి ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గిరిజనుల ప్రత్యేక సంస్కృతిని భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గురువారం సిరికొండ మండలం రిమ్మ గ్రామంలో నిర్వహించిన గుస్సాడి దండారి ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీవో మంద మకరంద్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామస్థులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సవాల్లో సందడి చేశారు.

వార్త మెయిన్ 12లో

ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

- **పట్టుదలతో చదివి.. తొలి ప్రయత్నంలోనే విజయం సాధించాలి**
- **నైపుణ్యాలను పెంపొందించుకొని స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి**
- **రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క**



ఏటూరునాగారం, నవంబర్ 05(జనంసాక్షి) : అభ్యర్థులు ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి విజయం సాధించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు. గురువారం ఏటూరునాగారం కేంద్రంలోని ఐటీడీఏ యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహిస్తున్న ఎస్ఐ, పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని, స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల శిక్షణను మంత్రి పరిశీలించారు. అభ్యర్థులతో నేరుగా మాట్లాడి శిక్షణ, వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఉద్యోగాలు సాధించే లక్ష్యంతో అభ్యర్థులు సన్నద్ధం కావాలని సూచించారు. జిల్లాకు మరిన్ని పోస్టులు కేటాయించాలని ముఖ్యమంత్రితో మాట్లాడామని, అదనపు పోస్టుల కోసం ప్రయత్నిస్తున్నామని తెలిపారు. జిల్లా యువతకు శిక్షణ అందించేందుకు కలెక్టర్, ఎస్పీ, ఐటీడీఏ పీఓతో చర్చించి ప్రత్యేక ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ఐటీడీఏ ద్వారా గిరిజన అభ్యర్థులకు, పోలీసు శాఖ ఆధ్వర్యంలో అన్ని వర్గాల అభ్యర్థులకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. విశ్వ అకాడమీ ద్వారా కల్పిస్తున్న శిక్షణ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోటీ రోజురోజుకూ పెరుగుతున్నందున వచ్చే అవకాశంలో ప్రయత్నిద్దామనే ఆలోచనకు తావివ్వకుండా, ఈసారి పరీక్షల్లోనే విజయం సాధించాలనే పట్టుదలతో చదవాలని మంత్రి సూచించారు. కుటుంబ సమస్యలు, ఇతర ఇబ్బందులను ఈ రెండు, మూడు నెలలు పక్కనపెట్టి శిక్షణ, పరీక్షల సన్నద్ధతపైనే దృష్టి సారించాలని తెలిపారు. వసతి సౌకర్యాన్ని వినియోగించుకోవడం ద్వారా ప్రయాణ సమయం ఆదా అవుతుందని, ఆ సమయాన్ని చదువుకు కేటాయించాలని సూచించారు. కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాల సాధనకు శారీరక దారుఢ్యం, మానసిక సామర్థ్యం రెండూ అవసరమని, శిక్షకులు అందిస్తున్న శిక్షణను శ్రద్ధగా అనుసరించాలని పేర్కొన్నారు. శిక్షణలో ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని అభ్యర్థులకు తెలిపారు. పరీక్షల్లో ప్రశ్నలను క్షుణ్ణంగా చదివి, ఇచ్చిన సమాధానాలను పరిశీలించి సరైన సమాధానాన్ని గుర్తించాలని మంత్రి సూచించారు. బహుళైచ్చిక ప్రశ్నల్లో సమాధానాలు ఒకేలా అనిపించే అవకాశం ఉన్నందున అయోమయానికి గురికాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. తొలిసారి పరీక్ష రాసే అభ్యర్థులు మరింత జాగ్రత్తగా పరీక్షలు రాయాలని సూచించారు. గతంలో పరీక్షలు రాసిన అభ్యర్థులు తాము చేసిన పొరపాట్లను గుర్తించి, అవి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకొని ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా, ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని తెలిపారు. అభ్యర్థులు బృంద చర్చలు నిర్వహించుకొని, ఒకరికొకరు తెలిసిన విషయాలను పంచుకోవాలని మంత్రి సూచించారు. పరస్పర చర్చల ద్వారా అవగాహన పెరుగుతుందని, చదివిన అంశాలు గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. మిగతా 12లో..

ఎస్సైలు, స్టేషన్ రైటర్లకు 12 రోజుల ప్రత్యేక శిక్షణ పూర్తి

నాణ్యమైన దర్యాప్తుతోనే నేరస్థులకు శిక్షలు పడేలా చూడాలి

□ వరంగల్ సీపీ ఎన్.శ్వేత



గీసుకొండ, నవంబర్ 5 (జనంసాక్షి) : కేసుల దర్యాప్తు, కోర్టు విధానాలపై ఎస్సైలు, స్టేషన్ రైటర్లకు నిర్వహించిన 12 రోజుల ప్రత్యేక శిక్షణ తరగతులు నవంబర్ 4న ముగిశాయి. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్ కాన్ఫరెన్స్ హాల్‌లో అక్టోబర్ 22న ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ శిక్షణలో కేసుల దర్యాప్తు విధానం, శాస్త్రీయ ఆధారాల సేకరణ, సాక్షుల విచారణ, వివిధ శాఖల నుంచి అవసరమైన ఆధారాల సేకరణ, చార్జిషీట్ల తయారీ, కోర్టులో సాక్షుల హాజరు తదితర అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు. పటిష్టమైన ఆధారాలతో కేసులను నిరూపించి నేరస్థులకు శిక్షలు పడేలా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత మాట్లాడుతూ.. నాణ్యమైన దర్యాప్తు, పకడ్బందీగా ఆధారాల సేకరణ, సమర్థవంతమైన ప్రాసిక్యూషన్‌తో కేసులను పక్కాగా నిరూపించాలని అధికారులకు సూచించారు. దర్యాప్తులో ప్రతి అంశానికి ప్రాధాన్యతనిస్తూ చట్టపరమైన విధానాలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. అధికారుల పనితీరు, దర్యాప్తు ప్రతిభ, కేసుల పరిష్కారంలో సాధించే ఫలితాల ఆధారంగా ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు, రివార్డులు అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, సీసీఆర్బీ ఏసీపీ దేవిడ్ రాజ్, సీసీఎస్ ఏసీపీ సదయ్య, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, సీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ దామోదర్ రెడ్డితో పాటు ఇతర పోలీస్ అధికారులు, ఎస్సైలు, స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో రైతులకు ఎరువుల కొరత



- **వెయ్యి టీఎంసీల నీటిని సముద్రం పాలు చేసిన ఘనత రేవంత్ రెడ్డిది**
- **క్రాప్ హాలిడే ప్రకటిస్తే రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం చెల్లించాలి**
- **హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

వార్త మెయిన్ 7లో

ప్రభుత్వ ఆసుపత్రుల ఔషధాల నిల్వకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ బ్యూరో, నవంబర్ 05, (జనంసాక్షి) ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన ఔషధాలను వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) భవనంలో నిల్వ చేసేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని వైద్య విధాన పరిషత్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం వైద్య కళాశాల అనాటమీ విభాగంలో నిల్వ ఉంచిన ఔషధాలను అవసరాలకు అనుగుణంగా టీవీవీపీ భవనానికి తరలించాలని సూచించారు. ఔషధాల అవసరం, ప్రాధాన్యత ఆధారంగా క్రమబద్ధంగా నిల్వ చేయాలని, వాటి సరఫరా, నిర్వహణకు అవసరమైన సిబ్బందిని సమకూర్చుకోవాలని ఆదేశించారు. ఔషధాలు పాడవకుండా సురక్షితమైన ప్రదేశంలో భద్రపరచాలని, నిల్వ కేంద్రానికి అవసరమైన భద్రతా ఏర్పాట్లు కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, డీసీహెచ్ఎస్ కాశీనాథ్, అధికారులు సౌమ్య, వంశీ మాధవ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థుల కోసం సంకల్ప్ కార్యక్రమానికి శ్రీకారం



నెరడిగొండ నవంబర్5(జనంసాక్షి):విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించి,చదవులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని డిఆర్ పి జాధవ్ తానాజీ పేర్కొన్నారు. గురువారం రోజున మండలంలోని జడ్పీ ఎస్ హెచ్ వాంకిడి పాఠశాల విద్యార్థుల్లో ప్రాథమిక అభ్యసన సామర్థ్యాలను పెంపొందించి, విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో చేపట్టిన సంకల్ప కార్యక్రమ పోస్టర్ను పాఠశాలలో కాంప్లెక్స్ంద ప్రధానోపాధ్యాయులు వివేకానంద్ కుమార్,డిఆర్పి జె.తానాజీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశమై సంకల్ప కార్యక్రమ అమలుపై దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన10 రోజుల కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు.ముఖ్యంగా అభ్యసనంలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అదనపు అభ్యాసం,వ్యక్తిగత బోధన,నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.తెలుగు, ఆంగ్లం,గణితం సబ్జెక్టులలో విద్యార్థుల ప్రాథమిక సామర్థ్యాలను బలోపేతం చేస్తూ, 90 నుంచి 95 శాతం మంది విద్యార్థులు నిర్దేశిత అభ్యసన ఫలితాలను సాధించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

నైపుణ్య శిక్షణతో కూలీల సామర్థ్యం పెంపునకు చర్యలు



బెల్లంపల్లి, నవంబర్ 5 (జనం సాక్షి) నెన్నెల మండలంలోని చిత్తాపూర్ గ్రామపంచాయతీ రైతు వేదికలో వీబీ జీ రామ్ పథకంలో భాగంగా వివిధ గ్రామపంచాయతీల నుంచి గుర్తించిన 40 మంది మేట్లకు ఒకరోజు మండలస్థాయి నైపుణ్య శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేట్ల పనితీరు, సామర్థ్యాన్ని మెరుగుపరచడంతో పాటు పనుల కొలతలు తీసుకునే విధానం, కూలీలకు రోజుకు రూ.308 వేతనం లభించేలా పనుల కొలతలు, మార్కింగ్ విధానంపై శిక్షణ అందించారు. ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణచందర్‌రావు, డీఆర్డీఏ ఐఈసీ నోడల్ అధికారి సదానందం, చిత్తాపూర్ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్‌లు, ఏపీవో నరేష్, ఈసీ స్వామి, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామపంచాయతీల నుంచి వచ్చిన మేట్లు పాల్గొన్నారు.

పంట కుంటలతో రైతులకు ఎంతో ప్రయోజనం

వర్షపు నీటి సంరక్షణతో భూగర్భ జలాల పెంపు

పంట కుంటల ప్రాధాన్యతను వివరించిన ఎంపీవో భీమేశ్



కుబీర్, నవంబర్ 5**(జనంసాక్షి)** : రైతులకు పంట కుంటలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, వర్షపు నీటిని వృథా కాకుండా నిల్వ చేసుకోవడం ద్వారా పంటలకు సాగునీటి అవసరాలను తీర్చుకోవచ్చని ఎంపీవో ఆష్టం భీమేశ్ అన్నారు. గురువారం కుబీర్ మండలం చోండి గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పొలాల కుంటను ఆయన సందర్శించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న ఉపాధి కూలీలతో మాట్లాడి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంట కుంటల నిర్మాణం వల్ల వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు భూగర్భ జలమట్టం పెరిగేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. నీటి కొరత సమయంలో నిల్వ చేసిన నీటిని పంటల అవసరాలకు వినియోగించుకోవచ్చని తెలిపారు. నేల కోతను అరికట్టడంతో పాటు వ్యవసాయానికి నీటి భద్రత కల్పించడంలో పంట కుంటలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. రైతులు పంట కుంటల నిర్మాణంపై ఆసక్తి చూపాలని, ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందులో సర్పంచ్ సూర్యబాను క్రాంతి, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ భోజన్న, ఉపాధి కూలీలు ఉన్నారు.

అంగన్వాడీ కేందంలో పోషకహారం పంపిణీ



పెంచికల్ పేట్, నవంబర్ 5(జనంసాక్షి) పెంచికల్ పేట్ మండలంలోని ఎల్లూర్ గ్రామపంచాయతీ లోని కొత్తగూడ ఆదర్శ అంగన్వాడీ కేంద్రంలో గురువారం రోజున సర్పంచ్, చప్పిడే. రవీందర్ చేతులమీద పౌష్టికహారం పంపిణీ చేయడం జరిగిందని,అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో లభించే పౌష్టికహారాన్ని, చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, తప్పకుండ తీసుకోవాలని, పౌష్టికహాహారాన్ని తీసుకోవడం వల్ల, పిల్లల ఆరోగ్యాంగా ఎదుగుతారని అన్నారు. అర్హులైనా ప్రతి ఒక్కరూ,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు, దామోదర్,అంగన్వాడీ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో న్యాయ విజ్ఞాన సదస్సు



దిలావర్‌పూర్, నవంబర్ 05, (జనం సాక్షి): మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు (లీగల్ లిటరసీ ప్రోగ్రామ్) నిర్వహించారు. ఈ కార్యక్రమనీకి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి పి. రవీందర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి చట్టాలపై ప్రాథమిక అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బాల్య వివాహాల నిరోధక చట్టం, మహిళా రక్షణ చట్టాలు, పిల్లల హక్కులు తదితర అంశాలపై విద్యార్థినులకు వివరించారు. ఆపద సమయాల్లో న్యాయ సేవా అధికార సంస్థ అందించే ఉచిత న్యాయ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామలింగం బృందం, స్థానిక ఎస్సై, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

నాణ్యమైన పాల ఉత్పత్తులకు నందన్ పాల కేంద్రం

మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల



నిర్మల్ టౌన్: నవంబర్ 05,(జనంసాక్షి) పట్టణంలోని శాంతినగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన నందన్ పాల కేంద్రాన్ని మున్సిపల్ వైస్‌చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి గురువారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో పాల కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నూతనంగా వ్యాపారం ప్రారంభించిన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎస్.పి. రాజు, చెనిగరపు నరేష్, పెండం శ్రీనివాస్, కొండాజీ రాఘవేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

కారు స్టీరింగ్ పట్టిన నల్ల వినయ్ రెడ్డి

కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

నిర్మల్ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం



లక్ష్మణ చందా, నవంబర్ 5 (జనం సాక్షి): నిర్మల్ నియోజకవర్గ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకోనుంది. లక్ష్మణ చందా మండలంలోని వడ్యాల్ గ్రామానికి చెందిన వ్యాపారవేత్త, యువ నాయకుడు నల్లా వినయ్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో గురువారం ఉదయం గులాబీ కండువా కప్పుకున్నారు . దీంతో నల్లా వినయ్ రెడ్డి రాజకీయంగా కారు ఎక్కడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గత కొంతకాలంగా సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామస్థులతో పాటు ప్రజల్లో మంచి గుర్తింపు సంపాదించుకున్న వినయ్ రెడ్డి రాజకీయాల్లోకి అడుగుపెడుతుండటంతో ఆయన అనుచరులు, అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. యువ నాయకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరడం ద్వారా రాజకీయ ప్రస్థానానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ బిఆర్ఎస్ నాయకులు రామ్ కిషన్ రెడ్డి, మరుకొండ రాము, కృష్ణారెడ్డి, రాజేందర్, శ్రీనివాస్, లక్ష్మణ్, నగేష్ తదితరులు ఉన్నారు.

చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీలే కీలకం



బైంసా, నవంబర్, 05 (జనంసాక్షి): పట్టణంలోని ఓవైసీ నగర్ 5వ సెంటర్ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పౌష్టికాహారం, ప్రాథమిక విద్యతో పాటు ఆరోగ్య పరిరక్షణ సేవలను అందిస్తున్నారు. చిన్నారుల ఎదుగుదల, ఆరోగ్య సంరక్షణ, పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు అంగన్వాడీ సూపర్‌వైజర్ రాధిక తెలిపారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధిలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రానికి చిన్నారుల తల్లిదండ్రులు వెయిట్ మిషన్, ఒక కుర్చీ, ఫ్యాన్‌ను అందజేశారు. కార్యక్రమంలో సీడీపీఓ అమ్రిన్ ఫరా, అంగన్వాడీ సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దండారి నృత్యాలు డోలీ చప్పులతో ఘన స్వాగతం

కొమురం భీం విగ్రహానికి ఘన నివాళులు

గుస్సాడిలు గ్రామస్తులతో కలిసి దండారి నృత్యలు చేసిన బోథ్ మాజీ ఏమ్మెల్యే



బజార్హత్నూర్/ఇచ్చోడ(జనం సాక్షి):- ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం ఇచ్చోడమండలంలో ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే దండారి ఉత్సవాలు గిరిజన గ్రామాల్లో ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇచ్చోడ మండలంలోని బాదిగూడ గ్రామంలో నిర్వహించిన దండారి ఉత్సవాల్లో తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీ జిల్లా అధ్యక్షులు బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు పాల్గొని సందడి చేశారు. గ్రామానికి చేరుకున్న ఆయనకు స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామస్తులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొని ఆదివాసీ సంప్రదాయాల పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా గిరిజనుల ఆరాధ్య దైవం, ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన వీరుడు కొమురం భీం విగ్రహానికి రాథోడ్ బాపురావు గారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కొమురం భీం ఆశయాలు, పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఆదివాసీల ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తులు, స్థానిక నాయకులు, యువకులతో ఆయన ఆత్మీయంగా ముచ్చటించారు. గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో రాథోడ్ బాపురావు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అందించిన సహకారాన్ని గ్రామస్తులు గుర్తుచేసుకున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, గ్రామాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చారని కొనియాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఆపద సమయంలో అండగా నిలిచిన నాయకుడిగా ఆయనను అభివర్ణించారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గ్రామీణ ప్రాంతాల ప్రజలతో ఏర్పరచుకున్న అనుబంధాన్ని గ్రామస్తులు ప్రత్యేకంగా ప్రస్తావించారు. పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజలతో కలిసిమెలిసి ఉండే స్వభావం ఆయనకు ఉందని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ మద్దతును స్పష్టంగా ప్రకటించారు. గతంలో తమ గ్రామానికి, ప్రాంతానికి చేసిన సేవలను మరువలేమని, భవిష్యత్తులోనూ మాజీ ఏమ్మెల్యే రాథోడ్ బాపురావు వెంటే ఉంటామని వెల్లడించారు.ఆయనకు తమ సంపూర్ణ సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. గ్రామస్తుల అభిమానానికి మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు కు కృతజ్ఞతలు తెలిపారు. దండారి ఉత్సవాలు కేవలం వేడుకలు మాత్రమే కాకుండా ఆదివాసీ సమాజ ఐక్యతకు, తరతరాలుగా వస్తున్న సంస్కృతి పరిరక్షణకు వేదికలుగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. సంప్రదాయ నృత్యాలు, ఆచార వ్యవహారాల ద్వారా గిరిజనుల జీవన విధానం, కళా వైభవం ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. బాదిగూడ గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమం ఆదివాసీ సంప్రదాయాల పట్ల ఉన్న గౌరవంతో పాటు మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావుకు గ్రామస్తులతో ఉన్న అనుబంధాన్ని మరోసారి చాటిచెప్పింది. ఉత్సవాల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. స్థానికులు, యువత, గిరిజన పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ పటేన్లు మరియు మండల్ కన్వీనర్ షేక్ ఖిలాల్ బాయ్ మైనార్టీ మండల చైర్మన్ షేక్ ఫారీద్ సిరికొండా మండల్ కన్వీనర్ సతీష్ జాదవ్ గులాబ్ జైనున్ హస్సేన్ అత్తహుళ్ల కలిమ్ మరియు గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కుబీర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

ఎంఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

విద్యార్థులే సామాజిక మార్పునకు చోదకశక్తి

కులవివక్ష నిర్మూలన, సామాజిక న్యాయమే లక్ష్యం



కుబీర్, నవంబర్ 5, (జనంసాక్షి): కుబీర్ మండల కేంద్ర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎంఎస్ఎఫ్ నిర్మల్ జిల్లా కో-ఇన్‌చార్జిలు గడేకర్ మహేశ్వర్ మాదిగ, అన్నెవరే గజేందర్ మాదిగ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి జిల్లాపెల్లి సుగుణాకర్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆశయాలను విద్యార్థులు ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పింఛన్లు, ఆరోగ్యశ్రీ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు వంటి హక్కులు, సంక్షేమ ఫలాలు ఉద్యమాల పోరాటాల ద్వారా సాధ్యమయ్యాయని వివరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించినట్లుగానే, సామాజిక మార్పు కోసం కూడా విద్యార్థులు చైతన్యవంతులై పోరాడాలని సూచించారు. కులవివక్షను రూపుమాపి సమానత్వ భావనను పెంపొందించడమే ఎంఎస్ఎఫ్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం నవంబర్ 6న జరగనున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంఎస్ఎఫ్ సదస్సుకు కుబీర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు, విద్యార్థులు, ఎంఎస్ఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీపూలజీ బాబా భవ్య దివ్య సమాధి మందిరం భూమి పూజ చేసిన ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్



జైనూర్, నవంబర్ 5(జనం సాక్షి) మండలం పట్నాపూర్ గ్రామంలో ఆధ్యాత్మిక యోగి సంత్ శ్రీశ్రీశ్రీ పరమహంస సద్గురు పూలజీ బాబా నూతన ధ్యాన దివ్య భవ్య మందిరం నిర్మాణానికి బాబా సతీమణి ఇంగిలే దుర్పాత బాయి ఎంపీ గోడం నగేష్ చేతుల మీదుగా భూమిపూజ చేశారు అనంతరం ఆదిలాబాద్ ఎంపీ మాట్లాడుతూ బాబా యొక్క మందిరం నిర్మాణానికి తన వంతుంగ ఆర్థిక సహాయం అందిస్తాను అని కొనియాడారు శ్రీ పూలజీ బాబా ధ్యాన మందిరం భక్తుల సౌకర్యాల కొరకు ప్రత్యేక నిధులు కేటాయిస్తాను అని తెలిపారు అనంతరం రాథోడ్ రితేష్ మాట్లాడుతూ బాబా యొక్క ఆశీర్వాదంతో నేటికి మా కుటుంబంలో అందరూ సుకంగా ఉన్నారు బాబా దివ్య మందిరం కొరకు మా వంతుగా నిధులు అందిస్తాం అని కొనియాడారు బాబా యొక్క మందిరం చారిత్రక నిర్మాణం ఉండేలా రాయితో కట్టడం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఆదర్శనంగా నిలవాలని ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని తెలిపారు అనంతరం ధ్యాన కేంద్రంలో వచ్చిన ముఖ్య అతిథులకు సంస్థాన్ కమిటీ తరుపున సలువతో సన్మానం చేశారు తహసీల్దార్ అడా బిర్స అర్ ఐ మోహన్ కమిటీ సభ్యులు దాదా రావు సుభాష్ గోవింద్ సర్పంచులు కేశవ్ దేవ్ షావ్ మనిక్ రావు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని 15 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి ప్రజలను ఆదుకోవాలి

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా ఇన్చార్జి కామ్రేడ్ భూపాల్



ఆసిఫాబాద్, నవంబర్ 5 (జనం సాక్షి)ఆసిఫాబాద్ జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సీపీఎం జిల్లా కమిటీ సమావేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా ఇన్‌చార్జి కామ్రేడ్ భూపాల్ గారు మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 15 మండలాలు ఉండగా కేవలం 5 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ఎంపిక చేయడం సరైంది కాదని, మిగతా 10 మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించి జిల్లా ప్రజలందరినీ ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, క్వింటాల్ బియ్యం ధర రూ.10 వేలకు పైగా పలుకుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో కరువు ఏర్పడుతుందనే అంచనాల నేపథ్యంలో వ్యాపారులు ముందస్తుగానే పంటలను గోదాముల్లో నిల్వచేసి, కృత్రిమ కొరత సృష్టించి అధిక లాభాలు పొందేందుకు ప్రయత్నిస్తూ పేద ప్రజలను దోచుకునే పరిస్థితి నెలకొందని విమర్శించారు. ప్రభుత్వం సివిల్ సప్లై శాఖ ద్వారా తక్షణమే చొరవ తీసుకొని పేద ప్రజలకు నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. బియ్యం ధరలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో చౌకధరల దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని సీపీఎం పార్టీగా డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆసిఫాబాద్ జిల్లాలోని ఆదివాసీ మండలాల్లో అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయని, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి ఆదివాసీ ప్రాంతాల సమస్యలను పరిష్కరించాలని కోరారు. జిల్లావ్యాప్తంగా సిర్పూర్ పేపర్ మిల్ కార్మికులతో పాటు వివిధ రంగాల్లో పనిచేస్తున్న సంఘటిత, అసంఘటిత కార్మికులకు వేతనాలు సకాలంలో అందకపోవడం, కనీస వేతనాలు అమలు కాకపోవడంతో కార్మికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. జిల్లాలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా సంబంధిత అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ప్రజలు, కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం రాబోయే రోజుల్లో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని కామ్రేడ్ భూపాల్ గారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి కూశన రాజన్న, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం దినకర్, కోట శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు రాజేందర్, టీకానంద్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

రామప్ప ఆలయానికి స్టీలు హుండీ బహుకరణ



వెంకటాపూర్(రామప్ప), నవంబర్ 05(జనం సాక్షి):- వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో గల యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి విశాఖపట్నంకు చెందిన కీల ప్రదీప్ కుమార్, ఝాన్సీరాణి దంపతులు గురువారం స్టీలు హుండీని బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఇమ్మడి భాస్కర్ మాట్లాడుతూ.. భక్తులు ఆలయ అభివృద్ధికి, సౌకర్యాల కల్పనకు తమ వంతు సహకారం అందించడం అభినందనీయమన్నారు. భక్తుల సౌకర్యార్థం హుండీని బహుకరించిన దాతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధిలో భక్తులు, దాతల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బందిలు పాల్గొన్నారు.

కాగజ్ నగర్, సబ్ కలెక్టర్, హర్ష చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసిన, ఎల్కపల్లి సర్పంచ్



పెంచికల్ పేట్ నవంబర్ 5,(జనంసాక్షి) పెంచికల్ పేట్ మండలంలోని ఎల్కపల్లి సర్పంచ్. భక్తు. రాంచందర్, గురువారం రోజున సబ్ కలెక్టర్, హర్ష చౌదరి, ని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలు గ్రామ అభివృద్ధి అంశాలు, ప్రజ సమస్యలను గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమలపై సబ్ కలెక్టర్ కు వివరించగా, అయన సానుకూలంగా స్పందించి, తమ గ్రామాభివృద్ధికి సహకరిస్తామని తెలిపారని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, జునగరి. మధుకర్, తోట. రాజకుమార్‌లు పాల్గొన్నారు.

గౌడ జాతి అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తా

జిల్లా అధ్యక్షుడు బత్తిని శివశంకర్ గౌడ్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): గౌడ జాతి అభివృద్ధి, సంక్షేమం, హక్కుల సాధనే లక్ష్యంగా అంకితభావంతో పనిచేస్తానని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గౌడ ఐక్య సాధన సమితి నూతన అధ్యక్షుడు బత్తిని శివశంకర్ గౌడ్ అన్నారు. గురువారం తన నియామక ఉత్తర్వులు అందుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని గౌడ కులస్తులందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడడంతో పాటు జాతి హక్కుల పరిరక్షణకు సమితి ఆధ్వర్యంలో నిరంతరం పోరాడుతానని పేర్కొన్నారు.

వార్డ్ మెంబర్ల ఫోరం నూతన అధ్యక్షురాలుగా మైదం శ్రావ్య ఎన్నిక



చిట్యాల (జనంసాక్షి): మండల కేంద్రంలో వార్డు మెంబర్ల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ వార్డు మెంబర్ల ఫోరం భూపాలపల్లి జిల్లా కన్వీనర్ రేణుకుంట్ల రమణ కుమార్, నియోజకవర్గ ఇన్చార్జి మారపల్లి కృష్ణమూర్తి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వార్డు మెంబర్ల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వార్డు మెంబర్లకు నెలసరి గౌరవ వేతనం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పనుల శిలాఫలకాలపై వార్డు సభ్యుల పేర్లు నమోదు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, అలాగే సర్పంచులతో సమానమైన గౌరవం వార్డు సభ్యులకూ దక్కాలని స్పష్టం చేశారు. నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక అనంతరం చిట్యాల మండల వార్డు మెంబర్ల ఫోరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనం అధ్యక్షురాలుగా మైదం శ్రావ్య,అధ్యక్షుడు దాసరపు సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల మమత,ఉపాధ్యక్షుడు ముస్లిం నాగరాజు,ప్రధాన కార్యదర్శి దొడ్డి నాగార్జున,జాయింట్ సెక్రెటరీ తీగల నాగరాజు,సెక్రెటరీ తోట సురేష్,సోషల్ మీడియా ఇన్ఛార్జి పిసర రాజేష్,గౌరవ సలహాదారు లటికే రాజు కమిటీ ఎన్నిక అనంతరం నూతన కార్యవర్గానికి ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దాసరపు సురేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వార్డు సభ్యుల సంక్షేమం, హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వార్డు సభ్యులు, ఫోరం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈవీఎంల గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 5 (జనం సాక్షి) : హనుమకొండ సుబేదారి రెడ్ క్రాస్ సమీపంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాంను నెలవారి తనిఖీలలో భాగంగా హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈవీఎం గోదాంకు వేసి ఉన్న సీళ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎం గోదాం వద్ద భద్రత, గోదాం పరిసరాల నిర్వహణ, సీసీటీవీ కెమెరాల పనితీరు తదితర అంశాలను పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సూచించారు. అదేవిధంగా ఈవీఎం గోదాం వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని భద్రతా సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

ప్రహరీ గోడ లేని బడి..తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విద్యార్థులు

సిపిఐ మండల నాయకులు మంద భాస్కర్



కేసముద్రం,అక్టోబర్ 5 (జనం సాక్షి) :బడికి ప్రహరి గోడ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఐ మండల నాయకులు మంద భాస్కర్ అన్నారు.గురువారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురంలోని ప్రాథమిక పాఠశాల ఎదురుగా సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రహరి గోడ లేక విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారనీ అన్నారు.ఈ పాఠశాలలోనే అంగన్వాడి సెంటర్ కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రహరి గోడ లేకపోవడం వలన పాఠశాల ఆవరణలోకి విషపురుగులు,పాములు,తేళ్లు వీటితోపాటు పందులు స్వేర విహారం చేస్తున్నాయని అన్నారు. దీంతో పాఠశాల విద్యార్థులతో పాటు అంగన్వాడి సెంటర్‌కు వచ్చే బాలింతలు,చంటి పిల్లలు భయాందోళన మధ్య చదువులు కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇట్టి విషయంపై దాదాపు 5 నెలల క్రితం మున్సిపాలిటీ వార్డుల సమావేశం నిర్వహించిన సందర్భంగా కమిషనర్ దృష్టికి తీసుకుపోగా సమస్యను వెంటనే పరిష్కరించడం కోసం తగు చర్యలు తీసుకుంటామని మున్సిపాలిటీ అధికారి, విద్యాశాఖ అధికారి హామీ ఇవ్వడం జరిగిందని కానీ నేటికీ అమలు కాకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థుల ప్రాణాలు అంటే అంత చులకన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే ప్రహరీ గోడ నిర్మాణంకై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సిపిఐ నాయకులు జన్ను రాజేందర్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ..రాష్ట్రస్థాయికి పోటీలకు ఎంపిక



కేసముద్రం,అక్టోబర్5 (జనం సాక్షి):జాతీయ బాలల విజ్ఞాన కాంగ్రెస్ జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కేసముద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ తొమ్మిదో తరగతి విద్యార్థినులు బి. హిమబిందు,కె. ప్రీతిలను పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ గురువారం అభినందించారు.విద్యార్థినులకు మార్గదర్శకత్వం వహించిన గైడ్ టీచర్ మేకల విష్ణును ప్రత్యేకంగా ప్రశంసించారు. మహబూబాబాద్‌లో బుధవారం నిర్వహించిన 32వ జాతీయ బాలల విజ్ఞాన కాంగ్రెస్ జిల్లా స్థాయి పోటీల్లో జంతు వ్యర్థాలు,వ్యవసాయ వ్యర్థాల నుంచి సేంద్రియ ఎరువుల తయారీ అనే వినూత్న ప్రాజెక్టును విద్యార్థినులు ప్రదర్శించారు.వ్యర్థాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ఎలా దోహదపడవచ్చో తమ ప్రాజెక్టు ద్వారా వివరించారు.ఈ ప్రాజెక్టు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో చిన్నతనం నుంచే శాస్త్రీయ దృక్పథం,పరిశోధనాత్మక ఆలోచనలను పెంపొందించాలని అన్నారు.పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారాలు కనుగొనేలా విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు.హిమబిందు,ప్రీతిలు రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన గైడ్ టీచర్ మేకల విష్ణుతో పాటు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ హనుమకొండ 4 వ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

ఆర్ట్స్ అండ్ సెన్స్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభల కరపత్రల ఆవిష్కరణ



ఈ నెల నవంబరు 25, 26,27, తేదీలలో హనుమకొండ నగరంలో జరిగే ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా 4, వ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు గురువారం ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ నగరంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ముందు జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు మన తెలంగాణ రాష్ట్రంలో చూసుకుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్న కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించలేదన్నారు రాష్ట్ర వ్యాప్తంగా 8,154 కోట్ల స్కాలర్ షీప్స్ ఫీజు రియంబర్స్ మెంట్ పెండింగ్లో ఉందన్నారు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకుందామంటే వారి సొంత డబ్బులు కట్టి తీసుకుంటున్నారన్నారు ఈ మహాసభల్లో హనుమకొండ జిల్లాలో తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యా రంగ సమస్యలపై భవిష్యత్ కార్యాచరణ రూపుదిద్దుకొని విద్యా రంగ సమస్యలను పరిష్కరించేందుకు పోరాటాలు చేస్తూ ముందుకు వెళ్తామన్నారు ఈ మాహాసభల విజయవంతం కోసం ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించి విజయవంతం చేయలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ , జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జస్వంత్ ,జిల్లా కమిటీ చెన్నూరి సాయికుమార్ మాసాని ప్రదీప్, సాల్మన్ రాజ్ , నాగరాజ్, అనుఫు భాను ప్రసాద్ ,మణిదీప్, రాజ్ కుమార్, నవీన్ సాయి, రణదీప్, తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా విక్రయాలకు లైసెన్స్ తప్పనిసరి

వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు



వెంకటాపూర్ (రామప్ప),నవంబర్ 05(జనం సాక్షి):- దీపావళి పండుగ నేపథ్యంలో బాణసంచా విక్రయించే దుకాణదారులకు లైసెన్సులు తప్పనిసరి ఉండాలని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు అన్నారు. ఈ మేరకైనా గురువారం మండల కేంద్రంలోని తాళ్లపాడు సెంటర్లో విలేకరులతో మాట్లాడారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలతోపాటు భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలనిఆయన సూచించారు. చెల్లుబాటు అయ్యే లైసెన్స్ పొందిన తర్వాతే దుకాణాల్లో బాణసంచా విక్రయాలు చేపట్టాలని అన్నారు.ప్రతి దుకాణంలో అగ్నిమాపక పరికరాలు, ఇసుక బకెట్లు, నీటి సదుపాయం తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. దుకాణాల వద్ద సిగరెట్ తాగడం, బహిరంగంగా మంటలు వెలిగించడం వంటి చర్యలను అనుమతించరాదని, విద్యుత్ వైరింగ్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.దుకాణాల వద్ద రద్దీ నియంత్రణకు చర్యలు తీసుకోవడంతో పాటు వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు.ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, దీపావళి వేడుకలు ప్రశాంతంగా, ప్రమాదరహితంగా జరిగేలా ప్రతి దుకాణదారుడు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్సై కోరారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.

ఉప్పరపల్లిలో ఘనంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం

విద్యార్థుల సమగ్రాభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం అవసరం

పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ



చెన్నారావుపేట, నవంబర్ 5 (జనం సాక్షి): మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రగతితో పాటు వారి వ్యక్తిగత, సామాజిక, మానసిక వికాసానికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమన్నారు. ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని తల్లిదండ్రులకు వివరించి, విద్యార్థుల హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. సమ్మేటివ్ అసెస్‌మెంట్--1 పరీక్షల ఫలితాలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, విద్యా ప్రమాణాలు, వెనుకబడిన విద్యార్థుల అభ్యసన లోపాలను తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థులలో గుర్తించిన అభ్యసన అంతరాలను అధిగమించేందుకు పాఠశాలలో నిర్వహించనున్న రెమిడియల్ బోధన, ప్రత్యేక అభ్యసన కార్యక్రమాల గురించి తెలియజేశారు.అలాగే తల్లిదండ్రులు ఇంటి వద్ద పిల్లల చదువును పర్యవేక్షించాలని, ప్రతిరోజూ కొంత సమయం చదువుకు కేటాయించేలా ప్రోత్సహించాలని, ఉపాధ్యాయులతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచించారు.ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు సునీత, పిన్నింటి బాలాజీ రావు, మొగిలి, సుందర్, సతీష్ కుమార్, రమాదేవి, రామకృష్ణ, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): భూమి హద్దుల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు, వివాదాలు తలెత్తకుండా రీ-సర్వే ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం రేగొండ మండలం పోచంపల్లి గ్రామంలో కొనసాగుతున్న రీ-సర్వే పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. సర్వే సిబ్బందితో మాట్లాడి డ్రై ల్యాండ్స్, వెట్ ల్యాండ్స్ గుర్తింపు, మ్యాపింగ్ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇప్పటివరకు 443 ఎకరాల రీ-సర్వే పూర్తయిందని, పోచంపల్లి, లింగాపూర్ గ్రామాల్లో రెండు ప్రత్యేక బృందాలతో సర్వే చేస్తున్నామని అధికారులు తెలిపారు.

రైతులతో మాట్లాడుతూ సరిహద్దుల గుర్తింపులో సహకరించాలని సూచించారు. అభ్యంతరాలు ఉంటే నిబంధనల ప్రకారం పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సర్వే తర్వాత నోటీసులు జారీ చేస్తామని, 60 రోజుల్లో అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. చెరువులు, పంట కాలువల ఆక్రమణలను గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలని రైతులు కోరగా, విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ప్రక్రియతో భూ రికార్డుల్లో పారదర్శకత పెరిగి వివాదాలకు ఆస్కారం ఉండదని పేర్కొన్నారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఏడీ కుసుమ కుమారి, తహసీల్దార్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

రబీలో వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

ఎల్‌నినో ప్రభావంతో రబీలో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. గురువారం పొలం బాట పట్టిన కలెక్టర్ క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడి వ్యవసాయ బోర్లు, సాగునీటి వనరుల పరిస్థితిని వివరించారు. వర్షపాతం లోటును దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, నీటి వనరులు, భూగర్భ జలాల లభ్యతను అంచనా వేసుకున్న తర్వాతే పంటలు వేయాలని సూచించారు. విద్యుత్ ఉన్నా బోర్లలో నీరు తగ్గిందని, నీటి లభ్యత చూడకుండా వరి వేస్తే పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తక్కువ నీటితో పండే స్వల్పకాలిక పంటల వైపు దృష్టి సారించాలని, వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలన్నారు. వ్యవసాయ, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు గ్రామాల్లో పర్యటించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. సరైన పంట ఎంపికతో పెట్టుబడి నష్టాలను నివారించుకోవచ్చని, పొలాల్లో ఫామ్ పాండ్స్, పర్క్యూలేషన్ ట్యాంకులు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

తాగునీటి కొరత రాకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు

ప్రజలకు తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. గురువారం ఐడీఓసీలో మంచినీరు, జలసిరి, పామ్ పాండ్స్, ఇంకుడు గుంతలు, వీబీజీ రాంజీ లేబర్ మొబిలైజేషన్, పశువుల మేత, ఆరోగ్య చర్యలపై పంచాయతీరాజ్, డీఆర్డీఓ, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, పశు సంవర్ధక, గృహ నిర్మాణ శాఖలతో సమావేశం నిర్వహించారు.

తాగునీటి వనరులు, సరఫరా వ్యవస్థలను నిరంతరం పర్యవేక్షించాలని, సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేయాలని, పైపులైన్లు, ట్యాంకులను తనిఖీ చేసి లీకేజీలు అరికట్టాలని ఆదేశించారు. జలసిరి పనులను లక్ష్యాలకు అనుగుణంగా నాణ్యతతో, గడువులోగా పూర్తి చేయాలని, భూగర్భ జలాల పెంపునకు ఇంకుడు గుంతలు, వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నీటి పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రూఫ్ స్థాయిలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని, కాటారం డివిజన్‌లో నత్తనడకన సాగుతున్న నిర్మాణాలను వేగవంతం చేయాలని, పశువుల మేత కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్డీఓ బాలకృష్ణ, డీపీఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు పత్రాల అందజేత

బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండవీటి ప్రదీప్ కుమార్



చెన్నారావుపేట, నవంబర్ 5(జనం సాక్షి): వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు కోసం నమోదు చేసుకున్న పత్రాలను జిపిఓ దేవేందర్‌కు అందించినట్లు బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండవీటి ప్రదీప్ కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు కోసం ఆన్లైన్ చేసుకున్న పత్రాలపై గెజిటెడ్ సంతకాలను చేయించి 40మంది పట్టభద్రులకు సంబంధించిన వాటిని జిపిఓ దేవేందర్‌కు అందించినట్లు తెలిపారు. గ్రామంలోని పట్టభద్రులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దారావత్ రమేష్, పంచాయతీ కార్యదర్శి కాసుల రాంబాబు, వార్డు సభ్యులు నరిశెట్టి సతీష్ కుమార్, లావుడియా చందు, గ్రామ మాజీ అధ్యక్షులు నరిశెట్టి రాజు, కస్పరాజు, సొలోమోను, రాజు, మంద వెంకన్న, అత్తిరామ్, గుగులోత్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి :ములుగు సీఐ సురేష్



వెంకటాపూర్ (రామప్ప), నవంబర్ 05(జనం సాక్షి):- ములుగు జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, ములుగు డి.ఎస్.పి ఎన్.రవీందర్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని జహీర్ నగర్ గ్రామంలో పోలీస్‌లు నాకాబంది నిర్వహించారు.ఈ సందర్భంగా ములుగు సిఐ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు . ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. అనంతరం గ్రామస్తులకు మాదకద్రవేయులపై అవగాహన కల్పించడంతోపాటు గ్రామంలో అనుమానిత ద్విచక్ర వాహనాల పత్రాలను పరిశీలించారు. జవహర్ నగర్ లో గ్రామస్తులకు గురువారం డ్రగ్స్ నిషేధంపై అవగాహన కల్పించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి వినియోగం వ్యక్తి గత జీవితంతో పాటు కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండడంతో పాటు ఇతరులను కూడా అప్ర మత్తం చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు కట్టుబడి ఉన్నారని, మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, విని యోగంపై ప్రజలు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు , ములుగు ఎస్సైలు వెంకటేష్, చెంద్రశేఖర్ వెంకటాపూర్, ములుగు పోలీస్ సిబ్బంది , గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల అరెస్టు సరైంది కాదు :చంటి భద్రయ్య



వెంకటాపూర్(రామప్ప),నవంబర్ 05 (జనం సాక్షి):- వెంకటాపూర్ మండలంలో పలువురు ఉద్యమకారులను ఎస్సై చల్ల రాజు ఆధ్వర్యంలో పోలీసులు గురువారం అరెస్టు చేసి సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య మాట్లాడారు. ప్రభుత్వం ఉద్యమకారులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అరెస్టులు చేయించడం అప్రజాస్వామికమని ఆయన అన్నారు.ఉద్యమ సమయంలో ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకోని తెలంగాణ సాధన కోసం పని చేసిన ఉద్యమకారులను ప్రభుత్వం ఇలా అక్రమంగా అరెస్ట్ చేయడం బాధాకరమని పేర్కొన్నారు. అరెస్ట్ అయిన వారిలో మండల జేఏసీ కన్వీనర్ నరేడ్ల వేణు, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్రా భద్రయ్య, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ జహీర్ పాషా, ఉన్నారు.

శ్మశాన వాటిక వరకు విద్యుత్ స్తంభాల ఏర్పాటు

పాపయ్యపేట గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్

చెన్నారావుపేట, నవంబర్ 5 (జనం సాక్షి): మండలంలోని పాపయ్యపేట గ్రామంలో కేంద్ర ప్రభుత్వం సహకారంతో జుగా పథకం ద్వారా వచ్చిన విద్యుత్ స్తంభాలను స్మశాన వాటిక వరకు వేయించినట్లు పాపయ్యపేట గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ గురువారం తెలిపారు. రాత్రి వేళల్లో ఎవరైనా చనిపోతే స్మశాన వాటిక వరకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చేదని రైతులు చీకట్లో పంట పొలాలకు ఆ దారి గుండా వెళ్లాలంటే అనేక అవస్థలు ఎదుర్కొనే వారన్నారు. నూతనంగా విద్యుత్ స్తంభాలను వేసి వాటికి లైట్లను ఏర్పాటు చేయడం మూలంగా స్మశాన వాటిక వరకు వెలుగులు విరజిమ్ముతాయని ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగాల సారంగం , వార్డ్ సభ్యులు గుర్రం రవి, మరపల వీరస్వామి, బండి రమేష్, మొర్రి కట్టయ్య, మండల రవి, కోరె అశోక్, మరాఠీ



ఉప్పలయ్య, మేడి సంతోష్, కందాల చంద్రమౌళి, అన్న కములయ్య, పల్లెపాటి నర్సింగ రావు, మేడి సాయిలు గౌడ్, పాల్గొన్నారు.

మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్ కుమార్ ఊరి వేసుకొని మృతి

సంతాపం తెలిపిన మాజీ జెడ్పిటిసి మారపాక రవి



స్టేషన్ ఘన్‌పూర్,నవంబర్ 05 (జనం సాక్షి) : రఘునాథపల్లి మండల మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్ (మణికంఠ)ఉరివేసుకొని మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్, స్టేషన్ ఘన్పూర్ మాజీ జెడ్పిటిసి మారపాక రవి గురువారం మృతుడి భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివా ళులర్పించి, సంతాపం తెలిపి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రజా జీవితంలో అజయ్ అందించినసేవలను గుర్తుచేసుకున్నారు. ఆయన మరణం పార్టీకి, కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, అభిమానులకు తీరని లోటని పేర్కొన్నారు.

జాతీయ హ్యాండ్‌బాల్ బరిలోకి పోకల మాన్యత పెద్దమడూరులో ఆనందం



దేవరుప్పుల, నవంబర్ 5 (జనం సాక్షి): జనగామ జిల్లా దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామానికి చెందిన పోకల మాన్యత హ్యాండ్‌బాల్ క్రీడలో ప్రతిభ చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడంతో గ్రామంలో హర్షం వ్యక్తమైంది. నిరంతర సాధన, పట్టుదలతో జాతీయ స్థాయికి ఎదిగిన మాన్యతను గ్రామ పెద్దలు, యువజన సంఘాల ప్రతినిధులు, క్రీడాభిమానులు, గ్రామ ప్రజలు అభినందించారు. జాతీయ పోటీల్లోనూ సత్తా చాటి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

కమలాపూర్‌లో అంగన్‌వాడీ భవనాలు,

అమూదాలపల్లిలో పంచాయతీ భవనానికి శంకుస్థాపన



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామంలో రెండు అంగన్‌వాడీ కేంద్ర భవనాలకు, అమూదాలపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే తమ లక్ష్యమని, చిన్నారుల సంక్షేమం కోసం అంగన్‌వాడీ భవనాలు, పాలన సౌకర్యం కోసం పంచాయతీ భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అక్రమంగా తరిలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత



పెంచికల్ పేట్, నవంబర్ 5,(జనంసాక్షి) ప్రభుత్వం పేదలకు అందించే బియ్యాన్ని కొంతమంది దళారులు అక్రమంగా వ్యాపారం చేస్తున్నారని వారిపై ఎన్ని కేసులు నమోదు చేసిన, వీరి దందా లను ఆపడంలేదని దహెగాం, పెంచికల్ పేట్ మధ్య ఉన్న పెద్దవాగు బ్రిడ్జి వద్ద ఎస్. ఐ. అనిల్ కుమార్,గురువారం రోజున తనిఖీలు నిర్వహిస్తుండగా ఒడ్డుగూడ గ్రామం నుండి, కౌటాలకు ట్రాలీ ఆటోలో తరలిస్తున్న నాలుగున్నర, క్వింటల్ల అక్రమ పీడీఎస్ బియ్యానీ పట్టుకొని,ఆటోను సీజ్ చేసి కేసునమోదు చేయడం జరిగిందని ఎస్. ఐ అనిల్ కుమార్ అన్నారు.అక్రమంగా దందాలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తికుకోవడం జరుగుతుందని అన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు సిఓఈ విద్యార్థులు



బెల్లంపల్లి, నవంబర్ 5, (జనంసాక్షి) రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంట్రల్ ఎక్సలెన్స్ బెల్లంపల్లి ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అకిడి విజయ సాగర్ తెలిపారు. కళాశాలలో బి వినయ్ కుమార్ సెకండ్ ఎంపీసీ, ఆర్ ప్రణవ్ సెకండ్ ఎంపీసీ, టి రాజేష్ ఫస్ట్ బైపిసి, వి విగ్నేష్ ఫస్ట్ బైపిసి, కే సిద్ధార్థ ఫస్ట్ ఎంపీసీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని వివరించారు. గత నెల 1న బెల్లంపల్లి జోనల్ స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయిలో ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల 6 నుంచి 8 వరకు భవాని శ్రీ అరబిందో జూనియర్ కాలేజ్ సైనిక్పురి సికింద్రాబాద్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి ఆదిలాబాద్ అండర్ 19 కార్యదర్శి బి బాబు రావు తెలిపారు. మంచిర్యాల జిల్లా డిఐఈఓ అంజయ్య మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. అనంతరం ప్రిన్సిపాల్ అకిడి విజయసాగర్ మాట్లాడుతూ సెంట్రల్ ఆఫ్ ఎక్సెన్స్ నుంచి ఐదుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం చాలా సంతోషకరమైన విషయమని, ఆటలతో మానసిక ధైర్యాన్ని కలుగుతుందని అన్నారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి జాతీయస్థాయిలో రాణించాలని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తన్నీరు గోపి, కమలాకర్, మల్లికార్జున్, అఖిల్, జ్యోతి, శివ, తేజస్విని, వ్యాయామ ఉపాధ్యాయులు అల్లూరి వామన్, ముచ్చకుర్తి రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాల యోధుడికి ఘన నివాళి ఏల సుందర్



దేవరుప్పుల, నవంబర్ 5 (జనం సాక్షి): తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్ల నరసింహులు ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకుడు ఏల సుందర్ అన్నారు. ఆయన 33వ వర్ధంతి సందర్భంగా కడవెండిలోని స్మారక స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుందర్ మాట్లాడుతూ ప్రజా హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం కోసం నల్ల నరసింహులు చేసిన పోరాటం మరువలేనిదని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాషిపాక రాములు, ఉపసర్పంచ్ నక్క రేణుక కొమరయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్, సుడిగెల హనుమంతు నక్క రమేష్, పడమటింటి కొమరయ్య, కాశబోయిన యాకన్న, కత్తుల సుధాకర్, భాషిపాక సతీష్, నిలసర్ప ప్రభాకర్, బిట్ల రామసోక్కం, గుమ్మడవెల్లి సోమన్న, నల్ల వీరస్వామి, యాదగిరి, ఉపేందర్, రామచంద్రు, చింతకింది మహేష్, బెల్లి సోమయ్య, యాదగిరి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవిపేటలో న్యాయ విజ్ఞాన సదస్సు



వెంకటాపూర్ (రామప్ప), నవంబర్ 05(జనం సాక్షి):- జాతీయ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాల మేరకు ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపేట గ్రామంలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.చండీశ్వరి దేవి మాట్లాడుతూ.. రైతులు చట్టాలపై, పోక్సో చట్టాలపై, సైబర్ క్రైమ్ పైన అవగాహన కలిగి ఉండాలన్నారు. మద్యపానం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఉచిత సలహాలు, సూచనలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు, సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్, ఉప సర్పంచ్ కొండా తిరుపతి, పంచాయతీ సెక్రెటరీ ఏ. నాగరాజు, ఏఈవో డి. దయాన, గ్రామ ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నల్ల నర్సింహులు పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకం



నల్లబెల్లి, నవంబర్ 05 (జనంసాక్షి): తెలంగాణలో నిజాం రజాకార్ల అరాచకాలు, రాచరిక వ్యవస్థ, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నల్ల నర్సింహులు చేసిన పోరాటం, చూపిన ధైర్యసాహసాలు నేటి యువతకు ఆదర్శమని బీసీ హక్కుల సాధన సమితి నాయకుడు కడియాల క్రాంతి కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో నల్ల నర్సింహులు 33వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. ఒకప్పుడు బానిసత్వంలో మగ్గిన తెలంగాణ నేడు చైతన్యవంతంగా మారడానికి, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు భూమి, ఆత్మగౌరవం దక్కడానికి ఆనాటి రైతాంగ సాయుధ పోరాటమే ప్రధాన కారణమన్నారు. ప్రైవేట్ టీచర్‌గా జనగామ తాలూకాలోని కొడకండ్లలో జీవితం ప్రారంభించిన నల్ల నర్సింహులు, విసునూరు రామచంద్రారెడ్డి దొర ఆగడాలను ఎదిరించేందుకు కమ్యూనిస్టు పార్టీలో చేరి సాయుధ దళాల్లో పనిచేశారని గుర్తుచేశారు. ఆయన పోరాట ఫలితంగా లక్షలాది ఎకరాల భూమి పేదలకు దక్కిందని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం లక్ష్మక్కపేటలో సైన్యానికి పట్టుబడి పోలీసులకు అప్పగించబడిన నల్ల నర్సింహులుకు స్థానిక కోర్టు ఉరిశిక్ష విధించిందని, అయితే హైకోర్టులో అప్పీలు చేసుకుని తన కేసును తానే వాదించుకుని విజయం సాధించడం ఆయన న్యాయపోరాట పటిమకు నిదర్శనమన్నారు. నల్ల నర్సింహులు జీవితం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకమని, ఆయన ఆశయాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కడియాల క్రాంతి కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొద్దుల దశరథం, బోగ భద్రయ్య, బొద్దుల నర్సయ్య, క్యాతం మొగిళి, పల్లికొండ రవి, మాజీ ఎంపీటీసీ వైనాల వీరాస్వామి, ఆకుల సాంబరావు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఆదర్శ విద్యార్థులు



కాటారం నవంబర్ 5 (జనం సాక్షి) : ఎస్‌జీఎఫ్‌ఐ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు శ్రావణ్ కుమార్, అవినాష్‌లు ఎంపికైనట్లు విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావులు గురువారం తెలిపారు. ఇటీవల హనుమకొండలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఎస్ జిఎఫ్ఐ క్రీడల్లో అత్యంత ప్రతిభ చాటి అండర్ 14 విభాగంలో శ్రావణ్ , అండర్ 17 విభాగంలో అవినాష్‌లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వారు వెల్లడించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులతో పాటు వారికి శిక్షణ ఇచ్చిన పీఈటీలు కార్తీక్, వెంకట్, లక్ష్మణ్ లను ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ కరుణాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి ఈ ప్రాంతానికే గర్వకారణంగా నిలవాలని అన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, జట్టుగా పనిచేసే మనస్తత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యతనిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, పీఈటీలు వెంకటేష్, లక్ష్మణ్, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ
ఓటు నమోదులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానీ బాబా



స్టేషన్ ఘన్‌పూర్,నవంబర్ 05 (జనం సాక్షి) : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానీ బాబా అన్నారు.ఉమ్మడి నల్లగొండ,వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుకార్యక్రమంలో భాగంగా స్టేషన్ ఘన్‌పూర్ శాసనసభ్యుడు కడియం శ్రీహరి ఆదేశాల మేరకు, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానీ బాబా ఆధ్వర్యంలో స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా షేక్ జానీ బాబా మాట్లా డుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై తమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు ను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో పట్టభద్రుల గొంతుకను వినిపించేందుకు ఓటు హక్కు ఎంతో కీలకమని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తప్ప నిసరిగా ఓటరు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఫయాజ్, అఫ్జల్, రాజు, అఖిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలు, రహదారి భద్రత,
డ్రగ్స్ రహిత సమాజంపై అవగాహన సదస్సు



ములుగు ప్రతినిధి, నవంబర్ 05(జనంసాక్షి). ములుగు డిగ్రీ కళాశాలలో గురువారం రోజున విద్యార్థులకు సైబర్ నేరాలు, రహదారి భద్రత మరియు డ్రగ్స్ వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పీ ఎన్ రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. నేటి ఆధునిక కాలంలో డిజిటల్ వినియోగం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా ఎక్కువవుతున్నాయని, అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, మరియు లింక్‌ల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు లేదా ఫిర్యాదు చేయాలని తెలిపారు. అలాగే రహదారి నిబంధనలను తప్పక పాటించాలని, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించడం ద్వారా ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని చెప్పారు. యువత మత్తు పదార్థాలకు (డ్రగ్స్) దూరంగా ఉండి, బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని, సమాజంలో డ్రగ్స్ రహిత వాతావరణాన్ని నింపడానికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పీ, ములుగు సీఐ దారం సురేష్, ములుగు ఎస్సై చంద్రశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ కె మల్లేశం, అధ్యాపక బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

తాండూర్ మేజర్ గ్రామపంచాయతీలో
డ్రైనేజీ పనుల ప్రారంభం: సర్పంచ్ ముడిమడుగుల సురేష్



తాండూర్, నవంబర్ 05(జనం సాక్షి) బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు తాండూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని 11వ, 7వ వార్డుల్లో డ్రైనేజీ పనులను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ముడిమడుగుల సురేష్ సాంప్రదాయబద్ధంగా కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, అన్ని వార్డుల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ ముడిమడుగుల సురేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సీరంగి శంకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ ఈస, ఉపసర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ, 7వ వార్డు సభ్యులు ఎండీ జుబేర్, 11వ వార్డు సభ్యులు దుర్గా చరణ్ మరియు భాస్కర్ గౌడ్, ఎండీ దావూద్, ఎండీ ఇలియాస్, నవాబ్ మెహబూబ్ ఖాన్, నియాజ్ అలీ, పశువుల శంకర్, బాబా తదితరులు పాల్గొన్నారు.

17న జిల్లా స్థాయి యువజనోత్సవాలు- జిల్లా యువజన అధికారి చిర్ర రఘు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): యువతీ యువకుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, కళా నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను వెలికితీసేందుకు జిల్లా స్థాయి యువజనోత్సవాలు 2026-27, వికసిత్ భారత్ యువ నాయకుల సంభాషణ కార్యక్రమాన్ని ఈ నెల 17న నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి చిర్ర రఘు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 17న మంగళవారం ఉదయం 9 గంటల నుంచి భూపాలపల్లిలోని ఇల్లందు క్లబ్ హాల్‌లో ఈ పోటీలను నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ యువజనోత్సవాల్లో జానపద నృత్యం (గ్రూప్), జానపద గీతాలు (గ్రూప్), పెయింటింగ్, మొబైల్ ఫోటోగ్రఫీ, కథా రచన అనే ఐదు విభాగాల్లో పోటీలు ఉంటాయని తెలిపారు. పోటీల్లో పాల్గొనే అభ్యర్థులు పోటీ తేదీ నాటికి 15 నుంచి 29 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని, గత మూడు సంవత్సరాల్లో రాష్ట్ర లేదా జాతీయ స్థాయి యువజనోత్సవాల్లో పాల్గొన్న వారు అర్హులు కారని, ప్రతి అభ్యర్థి ఒక విభాగంలో మాత్రమే పాల్గొనాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లా స్థాయిలో ఎంపికైన విజేతలకు రాష్ట్ర స్థాయి యువజనోత్సవాల్లో, అక్కడ ఎంపికైతే జాతీయ స్థాయిలో పాల్గొనే అవకాశం కల్పిస్తామన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు ముందుగా మై భారత్ పోర్టల్ -2027లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, పోటీ రోజున రిజిస్ట్రేషన్ ప్రింట్ అవుట్, ఆధార్ జిరాక్స్, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు తీసుకురావాలని కోరారు. జిల్లాలోని అర్హులైన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

డాక్టర్ నలమాస కృష్ణ అభ్యర్థిత్వానికి విద్యార్థి సంఘాల సంపూర్ణ మద్దతు
నేడు గన్‌పార్క్‌లో అభ్యర్థిత్వ ప్రకటన కార్యక్రమం పెద్ద సంఖ్యలో తరలిరావాలని పట్టభద్రులకు పిలుపు



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 5 (జనం సాక్షి) :నల్గొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో డాక్టర్ నలమాస కృష్ణ స్వతంత్ర అభ్యర్థిత్వానికి కాకతీయ యూనివర్సిటీ లోని పలు విద్యార్థి సంఘాలు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. ఈ మేరకు విద్యార్థి సంఘాల ప్రతినిధులు హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తమ సంఘీభావాన్ని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించారని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా నిరుద్యోగం, ఉద్యోగ నియామకాల్లో జాప్యం, ప్రభుత్వ విద్యారంగ సమస్యలు, విశ్వవిద్యాలయాల అభివృద్ధి, సామాజిక న్యాయం వంటి అంశాలు పట్టభద్రులను ప్రభావితం చేస్తున్నాయని విద్యార్థి సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో బలంగా వినిపించడంతో పాటు ప్రజాస్వామిక విలువలు, సామాజిక న్యాయం, నిరుద్యోగ యువత ఆకాంక్షలకు ప్రాతినిధ్యం వహించాలనే లక్ష్యంతో డాక్టర్ నలమాస కృష్ణ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలవడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఆయన అభ్యర్థిత్వానికి తమ సంఘాల తరపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు.నేడు హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద డాక్టర్ నలమాస కృష్ణ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వ ప్రకటన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల పరిధిలోని పట్టభద్రులు, నిరుద్యోగ యువత, ఉద్యోగులు, తెలంగాణ ఉద్యమకారులు, మేధావులు, ప్రజాస్వామికవాదులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోవిద్యార్థి సంఘాల ప్రతినిధులుఇప్ప పృథ్వి రెడ్డి , ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ పనికేర మోహన్ రాజ్ , కాకతీయ యూనివర్సిటీ జేఏసీకొమ్మరాజుల రాజు, విద్యార్థి ఉద్యమకారుడు ,కాంటెస్టెడ్ కార్పొరేటర్, 49 డివిజన్‌అనిల్, అడ్వకేట్ దామెర రవీందర్ , విద్యార్థిఉద్యమకారుడు స్వామి , పీడీఎస్యూనవకిరణ్ , అంబెడ్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ శివ, డెమెక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ భరత్, తెలంగాణ స్టూడెంట్స్ ఫోరమ్ నందు, ఆదివాసీ స్టూడెంట్స్ అసోసియేషన్ మనోహర్ - బీఎస్ఎఫ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లంపల్లి మండలంలో అభివృద్ధి దిశగా పరుగులు
మంత్రి సీతక్క చొరవతో మారనున్న రూపురేఖలు



ములుగు జిల్లాలో నూతనంగా ఏర్పాటైన జేడీ మల్లంపల్లి మండలం అభివృద్ధి దిశగా వేగంగా పరుగులు తీస్తోంది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క) ప్రత్యేక చొరవతో మండలం రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి.

10 ఏళ్ల కల సాకారం

మల్లంపల్లి ప్రాంత ప్రజల 10 ఏళ్ల ఆకాంక్షను మంత్రి సీతక్క గారు నెరవేర్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో మల్లంపల్లిని ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయించడమే కాకుండా, ప్రతిపక్ష పార్టీ నాయకుడు, దివంగత మాజీ జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ సేవలను గుర్తించి మండలానికి తన కుమారుని పేరు జేడీ మల్లంపల్లి గా నామకరణం చేయించి రాజకీయాలకు అతీతంగా విలువలకు పెద్దపీట వేశారని మల్లంపల్లి మండల అధ్యక్షురాలు కుసుమ సునీత మాట్లాడారు.

అభివృద్ధి పనుల జాతర గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం

ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా జిల్లాలో రూ. 32.41 కోట్లతో 689 పనులకు శంకుస్థాపన జరిగింది. ఇందులో మల్లంపల్లి మండల పరిధిలోని మల్లంపల్లి,జాకారం, బండారుపల్లి,శ్రీనగర్, మహ్మద్ గౌస్ పల్లి, పందికుంట,శివతండా, రాంచంద్రాపురం తదితర గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, ఇంటర్నల్ సీసీ రోడ్లు, డ్రైనేజీలు, సైడ్ కాల్వలు కూరగాయల మార్కెట్లు, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం వంటి పనులు చేపట్టారు.స్వచ్ఛ భారత్ మిషన్ కింద డ్రైనేజీ పనులు, మహిళా శక్తి ఉపాధి భరోసా కింద పశువుల షెడ్లు, మేకల షెడ్లు కూడా మంజూరు అయ్యాయి.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

మల్లంపల్లి మండల ప్రజల దీర్ఘకాలిక తాగునీటి సమస్యకు మంత్రి సీతక్క శాశ్వత పరిష్కారం చూపుతున్నారు. ఇటీవల రామప్ప సరస్సును సందర్శించిన మంత్రి, రామప్ప నీటిని డీఫ్లోరైడేషన్ ప్రాజెక్ట్ ద్వారా శుద్ధి చేసి ములుగు,వెంకటాపురం, గోవిందరావుపేట, మల్లంపల్లి మండలాలకు సురక్షిత తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టారు.గోదావరి నీటిని రామప్పకు తరలించే ప్రతిపాదన కూడా పరిశీలనలో ఉంది.

ప్రజా దర్బార్ ద్వారా నేరుగా పరిష్కారం

రాంచంద్రాపురంలో నిర్వహించిన ప్రజా దర్బార్ లో 30-40 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న 10,600 ఎకరాల భూముల పట్టాల సమస్యను పరిష్కరించి రైతులకు శాశ్వత హక్కులు కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.ఈ సందర్భంగా మండల సాధన సమితి నాయకులు మాట్లాడుతూ మాట ఇస్తే మడమ తిప్పని నాయకురాలు సీతక్క అని,మండలం ఇచ్చి, అభివృద్ధి పనులు తెచ్చి మల్లంపల్లి చరిత్రను మార్చారని కొనియాడారు.

రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి



బెల్లంపల్లి, నవంబర్ 5 (జనం సాక్షి) మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం నందులపల్లిలోని శ్రీలక్ష్మి--శ్రీనివాస రైస్ మిల్లులో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన పోరాటం ఫలించిందని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. విజిలెన్స్, ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు మిల్లును తనిఖీ చేసి సీజ్ చేయడం హర్షణీయమన్నారు. బీఆర్ఎస్ నాయకులు లేవనెత్తిన ప్రశ్నలు, చేసిన పోరాటం వృథా కాలేదని ఈ పరిణామం నిరూపించిందన్నారు. నవంబర్ 5న పలు దినపత్రికల్లో ప్రచురితమైన కథనాల ప్రకారం అధికారులు మిల్లులో నిల్వలను పరిశీలించి, పంచనామా నిర్వహించి సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వానికి అప్పగించాల్సిన ధాన్యం విషయంలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై మిల్లింగ్ లెక్కలు, ధాన్యం నిల్వలకు సంబంధించిన వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, రైస్ మిల్లు వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయ ఒత్తిళ్లతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైన నేపథ్యంలోనూ తమ పోరాటాన్ని కొనసాగించామని తెలిపారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా అధికారులు చర్యలు తీసుకోవడం ద్వారా చట్టం ముందు అందరూ సమానులేనన్న విషయం మరోసారి స్పష్టమైందన్నారు. ఒక ఎస్సీ మహిళను బినామీగా ఉంచి రైస్ మిల్లును నిర్వహిస్తూ ప్రయోజనాలు పొందుతున్నారన్న ఆరోపణలపై త్వరలో ఆదాయపు పన్ను శాఖకు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. మిల్లును సీజ్ చేయడంతోనే విచారణ ముగియకూడదని, ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని అంచనా వేసి, ధాన్యం నిల్వలు, మిల్లింగ్ లెక్కల్లో తేడాలకు బాధ్యులెవరో తేల్చాలని కోరారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా విచారణ కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రజల సొమ్ము, రైతుల కష్టార్జితం విషయంలో అక్రమాలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, ప్రజలు, రైతుల పక్షాన తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నెన్నెల గ్రామ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ఎండీ ఇబ్రహీం, తుడుం దెబ్బ అధ్యక్షుడు మానేపల్లి భీమయ్య (శ్రీను), పార్టీ గ్రామ అధ్యక్షుడు భీమరాజుల శ్రీనివాస్, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుర్గం కృష్ణస్వామి, అబ్బర్ల శ్రీశైలం, ఆశన్న, తాజ్, సంతోష్, దుర్గయ్య, ప్రవీణ్, సర్వర్ పాషా, నవీన్, చోటు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి- సిపిఐ డిమాండ్



బెల్లంపల్లి, నవంబర్ 5, (జనంసాక్షి) మంచిర్యాల జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి, నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం బెల్లంపల్లి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఈనెల 10న చలో కలెక్టరేట్ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, నియోజకవర్గ కార్యదర్శి దాగశీ మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య, పట్టణ కార్యదర్శి ఆడపు రాజమౌళి మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల తీవ్ర నీటి ఎద్దడి కారణంగా పంటలు దెబ్బతిని కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. పంటలు సాగు చేస్తున్న రైతులు, కౌలుదారులు నష్టపోయారని తెలిపారు. ప్రభుత్వం కరువు ప్రభావిత ప్రాంతంగా గుర్తించి మంచిర్యాల జిల్లాలోని అన్ని మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని, ఈ పరిస్థితిని వ్యాపారస్తులు సరుకులను బ్లాక్ మార్కెటింగ్ చేస్తూ ధరలు పెంచుతూ ప్రజలను దోపిడీ చేసే అవకాశం ఉందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తూ, నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రిస్తూ, రేషన్ కార్డు లబ్ధిదారులందరికి నిత్యవసర వస్తువులు ఉచితంగా సరఫరా చేయాలని అన్నారు. రైతు రుణాలను మాఫీ చేయాలని, పశువులకు మేత, తాగునీరు అందించి పశు పోషకులను ఆదుకోవాలని కోరారు. సాగునీరు, తాగునీరు సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ ఈనెల 10న కలెక్టర్ కార్యాలయం ముందు జరిపే ధర్నాలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయడానికి పార్టీ సభ్యులందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, మండల కార్యదర్శి బోశీతల లక్ష్మీనారాయణ, జిల్లా సమితి సభ్యులు రత్నం రాజం, మేకల రాజేశం, నాయకులు కే తిరుపతి, జి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

జీవనవ్యయాలకు అనుగుణంగా దినసరి వేతనాల సవరణపై పరిశీలన





జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు
ములుగు ప్రతినిధి,నవంబర్ 05(జనంసాక్షి). దినసరి వేతన ఉద్యోగుల సంక్షేమం, ప్రస్తుత జీవనవ్యయాలకు అనుగుణంగా న్యాయమైన వేతనాలను నిర్ణయించే అంశంపై జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులతో విస్తృతంగా చర్చించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న దినసరి వేతన ఉద్యోగుల వేతనాల సవరణ, పెంపుదలపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షెడ్యూల్ ఆఫ్ రేట్స్ 2026--27లో పేర్కొన్న రేట్ల ప్రాతిపదికన దినసరి వేతనాలను సవరించడం, పెంపుదల చేయడంపై కలెక్టర్ సమగ్రంగా చర్చించారు. ఉద్యోగుల సంక్షేమం, పెరుగుతున్న జీవనవ్యయాలను పరిగణనలోకి తీసుకొని వేతన సవరణ ప్రతిపాదనలపై అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో సహాయ కార్మిక అధికారి వి వినోద, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, డీసీవో రామ్మోహన్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి రవీందర్, వివిధ ఇంజనీరింగ్ శాఖల డీఈఈలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మేట్స్‌కు శిక్షణ.. పనుల నిర్వహణపై అధికారుల దిశానిర్దేశం

మేట్స్‌కు విధులు, బాధ్యతలపై అవగాహన



దేవరుప్పుల, నవంబర్ 5 (జనం సాక్షి) దేవరుప్పుల మండలంలోని 32 గ్రామ పంచాయతీలకు చెందిన సెమీ స్కిల్డ్ మేట్స్‌కు గురువారం దేవరుప్పుల క్లస్టర్ రైతు వేదికలో ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఎంపీడీవో మేనక పౌడెల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేట్స్‌కు విధులు, బాధ్యతలు, పనుల నిర్వహణపై శిక్షణతో పాటు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీవో ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్లు, 32 గ్రామ పంచాయతీల సెమీ స్కిల్డ్ మేట్స్ పాల్గొన్నారు.

నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు

ఎ ఎస్పి,రిత్విక్ సాయి కొట్టే



ఉట్నూర్ నవంబర్ 05 (జనం సాక్షి)ఉట్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుమ్మరి తండా గ్రామంలో 3 సంవత్సరాల 11 నెలల గిరిజన బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు నమోదైన కేసులో నిందితుడు సయ్యద్ హాజీ ఏ హాజీ, తండ్రి సయ్యద్ హైదర్‌ను పోలీసులు అరెస్టు చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించడం జరిగింది. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టడం జరిగింది. బాలిక భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, చట్టప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఈ సందర్భంగా ఎ ఎస్పి ఉట్నూర్ రుత్విక్ సాయి, ఐపీఎస్ మాట్లాడుతూ, చిన్నారులపై లైంగిక నేరాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

ప్రజల కష్టాలు తీర్చడంలో ప్రభుత్వం విఫలం



బెల్లంపల్లి, నవంబర్ 5, (జనంసాక్షి) ప్రజల కష్టాలను తీర్చడంలో ప్రభుత్వం విఫలం అయిందని ఎంసిపిఐయూ నాయకులు ఆరోపించారు. గురువారం బెల్లంపల్లి పట్టణంలోని ఎంసిపిఐయూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సెక్రెటరీయట్ సాక్షిగా మార్కెట్లో ధరల పెరుగుదల, ఎల్ నినో ప్రభావం వల్ల ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించడానికి ఇబ్బంది పడుతున్న ప్రజలను దృష్టిలో పెట్టుకొని మరికొన్ని నిత్యవసర సరుకులు ఇవ్వాలని అధికారులకు ఆదేశించినప్పటికీ నిత్యవసర సరుకులు ఇవ్వకపోవడం చాలా బాధాకరం అన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆరు నిత్యవసర సరుకులలో, కందిపప్పు, పామ్ ఆయిల్, చక్కెర, చింతపండు, కారప్పొడి, పసుపు వంటి సరుకులను రేషన్ కార్డుదారులకు ఇవ్వాలనే మాట ప్రకటనలకు మాత్రమే ప్రమితమయ్యాయని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం బియ్యంతో పాటు ఆరు నిత్యవసర సరుకులు ఇస్తామని హామీ ఇచ్చారో ఆహామీలను నిలబెట్టుకోవాలని, పేద ప్రజల బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, బెల్లంపల్లి మండల కార్యదర్శి తోగరి రాహుల్, రాజేష్, ఆకాష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దేందుకు శిక్షణ

స్వయం సహాయక సంఘాల వివరాల నమోదు, ఆధార్ ధ్రువీకరణపై అవగాహన



దిలావర్‌పూర్, నవంబర్ 5 (జనం సాక్షి): మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా దిలావర్‌పూర్ మండలంలో గురువారం నిర్మల్, సోన్ మండలాలకు చెందిన ఏపీఎంలు, సమాజ వనరుల వ్యక్తులు, గ్రామ సంస్థ సహాయకులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో సంఘ సభ్యుల ఆధార్ వివరాల ధ్రువీకరణ, సభ్యుల వ్యక్తిగత వివరాల నమోదు, స్వయం సహాయక సంఘాలు, గ్రామ సమాఖ్యల వివరాల నమోదు, నిర్దిష్ట గడువు ఆధారిత నివేదికల తయారీతో పాటు 'షీ లీప్స్', 'షీ రైడ్స్', వ్యక్తిగత ఆర్థిక అక్షరాస్యత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయడం, మహిళా సంఘాల కార్యకలాపాలను మరింత పటిష్టం చేయడంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ చరణ్ దాస్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు శోభారాణి, మారుతి, ఏపీఎంలు అడ్డిగ బోసు, అరుణ, వాణిశ్రీ, శిక్షకులు శ్రీనివాస్, శక్కారం పాల్గొన్నారు. నిర్మల్, సోన్ మండలాలకు చెందిన సీసీలు, గ్రామ సంస్థ సహాయకులు హాజరయ్యారు.

గ్రామీణ యువతకు స్వయం ఉపాధి శిక్షణ



నిర్మల్ బ్యూరో: నవంబర్ 05 ,(జనంసాక్షి) గ్రామీణ నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ అందించి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సారంగాపూర్ మండలం చించోలి (బి) సమీపంలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో ఆర్‌ఎస్‌ఈటీఐ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ భవన సదుపాయాలు, ఖాళీ స్థలాలు, శిక్షణకు అవసరమైన మౌలిక వసతులను పరిశీలించారు. యువతకు నాణ్యమైన శిక్షణ అందించి స్వయం ఉపాధి పొందేలా కార్యక్రమాలు నిర్వహించాలని, కేంద్రం ఏర్పాటును వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్, కేంద్రం మేనేజర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషి చేయాలి

యువమోర్చా మండల అధ్యక్షుడిగా డోంగ్రి నందకిషోర్ ఏకగ్రీవ ఎన్నిక



రెబ్బెన,నవంబర్05(జనంసాక్షి): భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ రెబ్బెన మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు మల్రాజ్ రాంబాబు అధ్యక్షతన మండల కేంద్రంలో పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, రాబోయే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చించారు. మండలంలోని అన్ని మోర్చాలకు అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను నియమించి కమిటీలను పూర్తి చేయాలని, ప్రతి బూత్‌కు ఇన్‌చార్జులను నియమించి పూర్తిస్థాయిలో బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా బీజేపీ యువమోర్చా రెబ్బెన మండల అధ్యక్షుడిగా డోంగ్రి నందకిషోర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో మండల నాయకులు, కార్యకర్తలు నందకిషోర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు మల్రాజ్ రాంబాబు, జిల్లా సీనియర్ నాయకులు కుందారపు బాలకృష్ణ, బట్టి వినోద్, ప్రధాన కార్యదర్శి సునర్కర్ తిరుపతి, డోంగ్రి నందకిషోర్, సప్త దిలీప్, ప్రశాంత్, లింగయ్య తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



బెల్లంపల్లి, నవంబర్ 5, (జనంసాక్షి) ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో నూతనంగా నిర్మించిన వంటగది, భోజనశాల పరిశీలించి, విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారంతో పాటు నాణ్యమైన విద్యా బోధన అందించాలని తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపిసి విద్యార్థినులకు గణితంలో అందిస్తున్న బోధన, వారి అభ్యసన స్థాయిని పరిశీలించి పలు సూచనలు చేశారు. బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, అధికారులతో కలిసి పట్టణంలోని పలు ప్రాంతాలలో ప్రభుత్వ భూముల పరిరక్షణ అంశాలను పరిశీలించారు. ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా నిరంతరం పర్యవేక్షించాలని, ఆక్రమణలు గుర్తించినట్లయితే వెంటనే స్పందించి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పట్టణంలోని కృష్ణా మందిర్ రోడ్డు నం.2 లో ధనలక్ష్మి ట్రేడర్ వారు ఏర్పాటు చేసిన బియ్యం అమ్మకాల అవుట్ లెట్ ను జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, మండల తహసిల్దార్ కృష్ణ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల ప్రస్తుతం మార్కెట్ లో నెలకొని ఉన్న పరిస్థితుల నేపథ్యంలో బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు అందరూ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని, తనిఖీల కోసం వచ్చే బృందాలకు వ్యాపారులు, ట్రేడర్లు సహకరించాలని తెలిపారు. 26 కిలోల బరువుతో కూడిన బిపిటి న్యూ రైస్ బ్యాగ్ ను 1 వేయి 430 రూపాయలు, స్టీమ్ రైస్ ను 1 వేయి 560 రూపాయలు, హెచ్ఎంటి స్టీమ్ రకం బియ్యం బస్తా 1 వేయి 898 రూపాయల చొప్పున అవుట్ లెట్ ద్వారా నిబంధనల ప్రకారం విక్రయించాలని నిర్వాహకులకు సూచించారు. జిల్లాలోని మంచిర్యాల, జైపూర్, బెల్లంపల్లి ప్రాంతాలలో ప్రత్యేక విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, భీమారం, కాసిపేట ప్రాంతాలలో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మార్కెట్ ధరలతో పాటు ప్రభుత్వం నిర్ణయించిన ధరల కటే తక్కువ ధరకు నాణ్యమైన బియ్యాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు విద్యుత్, త్రాగునీరు, సాగునీటి వినియోగంలో పొదుపు పాటించాలని తెలిపారు. రైతులు తక్కువ నీటి అవసరం ఉన్న జొన్న, మొక్కజొన్న, కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలలో నీటి వృధాను అరికట్టాలని, విద్యుత్ ను పొదుపుగా వినియోగించాలని, అవసరంలేని సమయంలో ఫ్యాన్లు, లైట్లు ఆపివేయాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 11 మండలాలను కరువు ప్రభావిత మండలాలుగా గుర్తించడం జరిగిందని, నేలను తేమ శాతం, పంటలపై ప్రభావం, లోటు వర్షపాతం అంశాలను ప్రామాణికంగా తీసుకొని శాస్త్రీయంగా అంచనా వేయడం జరిగిందని తెలిపారు. ప్రజా శ్రేయస్సు దృష్ట్యా అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఆయన వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

రైతు పొలాల్లోకి ఆధునిక సాంకేతికతలు

గుండంపల్లిలో రైతులకు వ్యవసాయంపై అవగాహన సదస్సు



దిలావర్‌పూర్, నవంబర్ 05, (జనం సాక్షి): దిలావర్‌పూర్ మండలంలోని గుండంపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 'రైతు పొలాల్లోకి ఆవిష్కరణలు' కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త కె. రాహుల్ విశ్వకర్మ, ముధోల్ వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఆకుల దినేష్ సంయుక్తంగా రైతులకు అవగాహన కల్పించారు. రబీ సాగును దృష్టిలో ఉంచుకుని గత పదేళ్లలో అభివృద్ధి చేసిన ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులకు వివరించారు. అధిక దిగుబడినిచ్చే విత్తన రకాల ఎంపిక, చీడపీడల సమగ్ర నివారణ, భూసార పరీక్షలు, సమతుల్య ఎరువుల వినియోగం, వ్యవసాయ యాంత్రీకరణపై అవగాహన కల్పించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఎల్‌నినో ప్రభావం కారణంగా నీటి లభ్యత తగ్గే అవకాశం ఉందని, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధిక నీరు అవసరమయ్యే వరికి బదులుగా జొన్న, సజ్జ, పెసర, మినుము, శనగ వంటి ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, సమర్థవంతమైన నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు రాజశేఖర్ రెడ్డి, గుండంపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి, ఆదర్శ రైతులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఉద్యాన వన పంటల్లో తేమను కాపాడుకోవాలి

ఉద్యానవన శాఖ అధికారి సుప్రజ



కౌటాల నవంబర్ 05 జనం సాక్షి నీటిని పొదుపుగా వినియోగిస్తూ ఆధునిక సాగు పద్ధతులను పాటించడం ద్వారా తక్కువ ఖర్చుతో మంచి దిగుబడులు సాధించవచ్చని ఉద్యానవన శాఖ అధికారి సుప్రజ అన్నారు.మండలంలోని గురుడపేట, గుడ్లబోరి గ్రామాల్లో గురువారం ఉద్యానవన పంటలను పరిశీలించారు.ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున మిర్చి, కూరగాయలు వంటి ఉద్యానవన పంటల్లో నేలలో తేమను కాపాడుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. పంటలకు అవసరమైన నీటిని పొదుపుగా వినియోగించడంతో పాటు మొక్కలకు సరైన సమయంలో నీరు అందించేందుకు డ్రిప్ (బిందు సేద్యం) స్ప్రింక్లర్ (తుంపర్ల సేద్యం) పద్ధతులను ఉపయోగించాలని రైతులకు సూచించారు.భూమిలో తేమ త్వరగా ఆవిరి కాకుండా ఉండేందుకు మల్చింగ్ పద్ధతిని అవలంబించాలని, డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాలపై ఉద్యానవన శాఖ ద్వారా సబ్సిడీ అందుబాటులో ఉందని, అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే డ్రిప్, స్ప్రింక్లర్ల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల వ్యవసాయ క్షేత్రాలను కూడా ఆమె సందర్శించి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సీహెచ్. అంజన్న, ఆర్. రేష్మిత, ఫినోలెక్స్ కంపెనీ ఉద్యోగి కిరణ్, గుడ్లబోరి గ్రామ ఉపసర్పంచ్ దంద్రే మధునయ్య, గ్రామ పెద్ద బండి రాజేందర్ గౌడ్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

కవ్వాల్ టైగర్ జోన్ రద్దు చేయాలని 75వ రోజు నిరసన దీక్ష



జన్నారం -- నవంబర్ 5 (జనం సాక్షి): కవ్వాల్ టైగర్ జోన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసన దీక్ష బుధవారం 75వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా భూమాచారి, మెంగని మహేష్, సందవేని మల్లేష్‌లతో పాటు పలువురు దీక్షలో పాల్గొని తమ నిరసనను కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల జీవనోపాధికి, స్థానిక ప్రజల హక్కులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. కవ్వాల్ టైగర్ జోన్ రద్దు చేసే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు."ప్రజల హక్కుల కోసం చేసే పోరాటం ఆగదు.. న్యాయం జరిగే వరకు నిరసన దీక్ష కొనసాగుతుంది" అని వారు పేర్కొన్నారు.

ఉపాధి హామీ కూలీల సమస్యలపై నవంబర్ 6న 'చలో హైదరాబాద్' - కరపత్రాల విడుదల



తాండూర్, నవంబర్ 05(జనం సాక్షి) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజువారీ కూలి రూ. 800లకు పెంచాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 6న నిర్వహించనున్న 'చలో హైదరాబాద్ కమిషనరేట్' ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పిలుపునిచ్చింది. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని ఐబి హమాలీ ఆఫీస్ వద్ద గురువారం నాయకులు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారాం, వ్యవసాయ కార్మిక సంఘం తాండూరు మండల అధ్యక్షులు వేల్పుల శంకర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల విస్తరణ పేరుతో అనేక గ్రామాలను వాటిలో విలీనం చేశారని, దీనివల్ల ఆయా గ్రామాల్లో అమలవుతున్న ఉపాధి హామీ పనులు రద్దయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదలు పనులు లేక గ్రామాలు వదిలి వలసలు వెళ్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాల్లోనూ పట్టణ పేదలకు ఉపాధి కల్పించే ఆలోచన చేయకపోవడం నిరాశకు గురిచేసిందన్నారు.

ప్రధాన డిమాండ్లు:

ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి 200 రోజుల పని దినాలు కల్పించాలి. రోజువారీ కనీస కూలి రూ. 800/- ఇవ్వాలి.

మేట్లకు కనీస వేతనం నిర్ణయించి, ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలు పెంచాలి. తక్షణమే కరువు మండలాలను ప్రకటించి, పేదలకు ఉపాధి పనులు చూపించాలి. కూలీలకు సంబంధించిన పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలి.

ఈ సమస్యల సాధనకై హైదరాబాద్ కమిషనరేట్ ముందు జరిగే ధర్నాలో ఉపాధి కూలీలు, క్షేత్రస్థాయి సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కరపత్రాల విడుదల కార్యక్రమంలో సంఘం నాయకులు, కార్మికులు తన్నీరు శ్రీను, కామెరా బాపు, మేడి ఎల్లయ్య, ఓద్నాల చందు, ధరణి బుచ్చయ్య, చదువుల రవీందర్, ఎం. చందు, పెరుగు చందు, తనివేని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరితే ముందుగా సంతోషించేది గురువులే

గురువులకు జీవితంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

పిల్లల చదువు, ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి: ఎస్సై కృష్ణారెడ్డి



కుబీర్, నవంబర్ 05, (జనంసాక్షి): విద్యార్థులు విద్యలో రాణించి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుని మంచి స్థాయిలో స్థిరపడితే అందరికంటే ముందుగా సంతోషించేది వారి గురువులేనని కుబీర్ ఎస్సై కృష్ణారెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ జీవితంలో గురువులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కుబీర్ మండలంలోని మలేగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోషకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిస్తే, గురువులు వారికి విద్యాబుద్ధులు నేర్పించి సమాజంలో మంచి పౌరులుగా ఎదిగేలా మార్గనిర్దేశం చేస్తారని అన్నారు. విద్యార్థులు సాధించే ప్రతి విజయం వెనుక గురువుల కృషి, ప్రోత్సాహం, మార్గదర్శకత్వం ఉంటాయని తెలిపారు. తాము బోధించిన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడం చూసి గురువులు పొందే ఆనందం వెలకట్టలేనిదని పేర్కొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవిస్తూ, వారు చెప్పే మంచి మాటలను ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షకీల్ హైమద్ మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో కీలకమని అన్నారు. పిల్లలు ప్రతిరోజూ పాఠశాలకు సక్రమంగా హాజరవుతున్నారా లేదా అనే విషయాన్ని తల్లిదండ్రులు గమనించాలని సూచించారు. ఇంటి వద్ద పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతోపాటు వారి ప్రవర్తన, క్రమశిక్షణను ఎప్పటికప్పుడు పరిశీలించాలని కోరారు. విద్యార్థులపై చదువుకు సంబంధించిన ఒత్తిడి పెంచకుండా వారిని ప్రోత్సహించాలని, ఉపాధ్యాయులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పిల్లల అభ్యసన పురోగతిని తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు మంచి నడవడిక, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తేనే పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయగలమని పేర్కొన్నారు. పోషకుల సమావేశం ద్వారా విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో సర్పంచ్ షెల్కే లక్ష్మీ ఆనంద్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉన్నారు.

దేవులగూడ గ్రామానికి ఆర్టీసీ అభ్యర్థన బస్ నిలయం

ఈ నెల 10వ తేదీ నుంచి ప్రారంభానికి చర్యలు -ఆర్టీసీ అధికారుల హామీ



రెబ్బెన,నవంబర్05(జనంసాక్షి): రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 10వ వార్డుకు చెందిన దేవులగూడ గ్రామంలో ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు తొలగనున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా దేవులగూడ గ్రామంలో ఆర్టీసీ బస్సులు నిలపకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను 10వ వార్డు సభ్యులు ఇగురపు వినోద్--సంజీవ్, సర్పంచ్ వెంకటేశం చారి దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు. దీంతో వారు ఈ సమస్యను ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రాజశేఖర్ దృష్టికి తీసుకెళ్లి, ప్రయాణికుల సౌకర్యార్థం దేవులగూడలో ఆర్టీసీ అభ్యర్థన బస్ నిలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డిపో మేనేజర్ ఈ నెల 10వ తేదీ నుంచి దేవులగూడలో అభ్యర్థన బస్ నిలయాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యలమంచిలి సునీల్ చౌదరి, ఉప సర్పంచ్ ఇస్తారి, వార్డు సభ్యులు జారిగి శ్రీనివాస్, ముంజం పుష్ప, ముంజం శ్యామ్రావ్, గందే సంతోష్, రాజేష్, దేవులగూడ గ్రామస్తులు శ్రీనివాస్, కిరణ్ సింగ్, రాపాల శ్రీనివాస్, విక్రమ్, రాధానారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన 5వ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్ -- 2026





హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 5 (జనం సాక్షి) : వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో 2026 నవంబర్ 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించిన 5వ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్--2026 ఘనంగా ముగిసింది.హనుమకొండలోని జేఎన్ఎస్ స్టేడియం, స్కిల్ స్టార్క్ స్కూల్, కిట్స్ కళాశాల క్రీడా ప్రాంగణం మరియు పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని రాణి రుద్రమదేవి హాలులో పురుష, మహిళా పోలీస్ క్రీడాకారులకు వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు.ఈ పోలీస్ మీట్‌లో భాగంగా వాలీబాల్, బాస్కెట్‌బాల్, ఖో-ఖో, కబడ్డీ, హాకీ, ఫుట్‌బాల్, సెపక్ తక్రా తదితర క్రీడా పోటీలను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ పోలీస్ యూనిట్లకు చెందిన 1,535 మంది పోలీస్ క్రీడాకారులు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్టీ జోన్-1 ఐజీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ, పోలీస్ సిబ్బందికి విధి నిర్వహణలో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని, ఇలాంటి క్రీడా పోటీలు సిబ్బందిలో క్రీడాస్ఫూర్తి, ఐకమత్యం, జట్టుగా పనిచేసే తత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. జాతీయ స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ క్రీడాకారులకు వార్షిక ఇంక్రిమెంట్లు కూడా లభిస్తాయని పేర్కొన్నారు.అనంతరం వివిధ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు, జట్లకు బహుమతులు, ట్రోఫీలను అందజేసి అభినందించారు. మూడు రోజుల పాటు క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించిన వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ ని మరియు ఇతర అధికారులను అభినందించారు.ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ మాట్లాడుతూ, రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన పోలీస్ క్రీడాకారులు చక్కటి క్రమశిక్షణతో క్రీడా పోటీల్లో పాల్గొని తమ క్రీడాస్ఫూర్తిని చాటారని తెలిపారు. ఇంతటి ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజాసేవలోనూ అదే ఉత్సాహంతో ముందుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా, మూడు రోజుల పాటు క్రీడా పోటీల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రాయల ప్రభాకర్ రావు, ఇతర అడిషనల్ డీసీపీలు, సీఐలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ జాతోతు హుస్సేన్ నాయక్‌కు వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు



కడెం: నవంబర్ 5(జనం సాక్షి) జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు శ్రీ జాతోతు హుస్సేన్ నాయక్ ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా గురువారం రోజున కడం మండల భారతీయ జనతా పార్టీ నాయకుల అధ్యర్యంలో మండలంలోని పలు సమస్యలను గురించి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మండల కేంద్రంలోనీ పాలు సమస్యలు ఆయన దృష్టికీ తీసుకువెళ్లడం జరిగింది అని తెలిపారు. అనంతరం గండిగోపాల్ పూర్ గ్రామానికి 3 ఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని, ఇస్లాంపూర్ గ్రామానికి ఆవాస్ యోజన పథకం కింద మంజూరైన ఇండ్ల నిర్మాణానికి అటవీ శాఖ తో పడుతున్నా ఇబ్బందులను తొలిగించాలని, మిద్దచింత గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని వారికీ వినతి పత్రం అందజేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కశవేణి శ్రీనివాస్,బీజేపీ ఎస్ టి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ నాయక్ మండల పలువురు నాయకులు కర్యకార్తలు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేకి ఎంపీకి స్వాగతం పలికిన దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు



స్టేషన్ ఘన్‌పూర్,నవంబర్ 04 (జనం సాక్షి) : విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరు కున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు, ఎమ్మెల్యే కడియం శ్రీహరికు బుదవారం రాత్రి చిల్పూర్ గుట్ట దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావుతోపాటు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు అపూర్వస్వాగతం పలికారు. విదేశీ పర్యటనను విజయవంతంగా ముగించుకు ని స్వదేశానికి తిరిగి వచ్చిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి హైదరా బాద్‌లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్ర యంలో పొట్లపల్లి శ్రీధర్ రావు తో పాటు నియోజ కవర్గ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. విమానాశ్ర యానికి చేరుకున్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి పుష్పగుచ్ఛాలు అంద జేసి,శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు తమపై చూపిస్తున్న అభిమానానికి, ఆత్మీయ స్వాగతానికి ఎంపీ కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పార్టీ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

బైండోవర్ నిబంధనలు అతిక్రమించినందుకు జరిమానా



శ్రీరాంపూర్(జనంసాక్షి): బైండోవర్ నిబంధనలు అతిక్రమించిన రౌడీ షీటర్ కి గురువారం మంచిర్యాల ఆర్డీఓ జరిమానా విధించారు.శ్రీరాంపూర్ సీఐ ఆకుల అశోక్ తెలిపిన వివరాల ప్రకారం శ్రీరాంపూర్ అరుణక్కనగర్ కి చెందిన సందీప్ అనే పాత నేరస్తుడు,రౌడీ షీటర్ ను సత్ప్రవర్తనతో ఉండుటకు గాను గతంలో మంచిర్యాల ఆర్డీఓ ముందు బైండ్ ఓవర్ చేయడం జరిగిందని అయినా కూడా ఆ యువకుడు సత్ప్రవర్తనతో ఉండకుండా,మళ్లీ నేరాలకు,గొడవలకు పాల్పడడంతో గురువారం ఆర్డీఓ ఎదుట హాజరుపరచగా బైండోవర్ నిబంధనలు అతిక్రమించినందుకుగాను ఆర్డీఓ నోటీస్ జారీచేయడం జరిగిందని,జారీ చేసిన నోటీసు ప్రకారం గడువు లోపల బైండోవర్ లోని షరతుల ప్రకారం 1లక్ష రూపాయల జరిమానా కట్టవలెనని లేనియెడల ఆరు నెలల జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని తెలిపారు.

ఉద్యమకారుల అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

అక్రమ అరెస్టులకు భయపడం.. ప్రజల పక్షాన పోరాటం ఆగదు

సీఎం రేవంత్ రెడ్డికి ఉద్యమకారుల హెచ్చరిక



దేవరుప్పుల నవంబర్ 05(జనం సాక్షి) తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద తెలంగాణ ఉద్యమకారులు చేపట్టిన కార్యక్రమానికి సంఘీభావం పలకడానికి వెళుతున్న తెలంగాణ ఉద్యమకారులు బిల్లా తిరుపతిరెడ్డి, మహమ్మద్ ఖాసింను గురువారం ఉదయం 6:00 గంటలకు దేవరుప్పుల పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ అరెస్టులపై తెలంగాణ ఉద్యమకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిల్లా తిరుపతిరెడ్డి, మహమ్మద్ ఖాసిం మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఉద్యమకారులను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మండిపడ్డారు. తెలంగాణ కోసం ఉద్యమించిన వారిపైనే నిర్బంధ చర్యలు చేపట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అరెస్టులు, అణచివేత చర్యలతో ఉద్యమ స్ఫూర్తిని అణచివేయలేరని స్పష్టం చేశారు. ఎన్ని అక్రమ అరెస్టులు చేసినా.. ప్రజల కోసం సాగించే మా పోరాటం ఆగదు అని వారు తేల్చిచెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల గొంతుకను నొక్కాలని చూస్తే ప్రజల నుంచి మరింత బలమైన ప్రతిఘటన ఎదురవుతుందని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఉద్యమకారులపై నిర్బంధాన్ని విడనాడాలని, ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హితవు పలికారు. ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరిస్తూ, ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్



స్టేషన్ ఘన్‌పూర్ , నవంబర్ 05 (జనం సాక్షి) :స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలో గాదె రత్నం మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్ గురువారం చనిపోయినటువంటి గాదె రత్నం పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించా రు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్‌తో పాటు సీనియర్ నాయకులు సింగపురం వెంకటయ్య, తాటికొండ హోటల్ యాదగిరి, సింగపూరశీ ఎల్లేష్, గడ్డమీది స్వామి, బస్కుల రవి, దావీద్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మంపేట పల్లె దవఖాన డాక్టర్ డిప్యూటేషన్ రద్దు చేయాలి



దుగ్గొండి, నవంబర్ 5 (జనం సాక్షి): దుగ్గొండి మండలం తిమ్మంపేట పల్లె దవఖానలో పనిచేస్తున్న డాక్టర్ డిప్యూటేషన్ రద్దుచేసి పూర్తి కాలం వైద్యాధికారి విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని స్థానిక సర్పంచ్ మోడెం శ్రీలత అధికారులను కోరారు. గురువారం తిమ్మంపేటలోని పల్లె దావకానాను సందర్శించగా డాక్టర్ లేకపోవడం గత కొద్ది రోజులుగా విధులు హాజరు కాకపోవడం హాస్పిటల్లో గడువు తీరిన మందులు ఉన్నట్లు వెల్లడైంది. తిమ్మంపేట గ్రామంలోని పల్లె దావకానాలో గత కొంతకాలంగా పనిచేయుచున్న డాక్టర్ పృథ్వీరాజ్ నెలల తరబడి విధులకు రాకపోవడంతో రోగులకు వైద్య సేవలు అందడం లేదని ఆమె ఆరోపించారు.గ్రామంలోని వివిధ రకాల జబ్బులతో బాధపడుతున్న ప్రజలు డాక్టర్ లేక అనేక ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది.ప్రధానంగా బిపి,షుగర్, సీజనల్ వ్యాధులతో బాధపడుతున్న ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఈ దావఖానాలో పనిచేసేవారు ఎవరు కూడా సమయపాలన పాటించకపోవడం, కనీసం బీపీ షుగర్ లాంటి జబ్బులకు కూడా మందులు లేవని చెప్పడం జరుగుతున్నది.ఇట్టి విషయమును జిల్లా డిఎంహెచ్ఓ కు తెలియపరచిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు . జిల్లా కలెక్టర్ ,జిల్లా మంత్రి వెంటనే స్పందించి మా గ్రామంలోని పల్లె దావకానకు రెగ్యులర్గా డాక్టర్ ను విధులకు హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ నాయకులు భూమా అశోక్ కడారి సురేష్ రాజ్ కుమార్ చిరంజీవి పాల్గొన్నారు

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాల పెంపునకు ప్రతిపాదనలు

ఈఆర్వోలు,రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ రవి సమీక్ష



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 5 (జనం సాక్షి) :జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాల పెంపునకు ప్రతిపాదనలను ఎన్నికల సంఘానికి పంపించనున్నట్లు హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లోజిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఎస్ఐఆర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియ, తదితర అంశాలపై ఈఆర్వోలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ, ఇప్పటి వరకు వచ్చిన వరంగల్ ఖమ్మం నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి ఓటరుగా నమోదుకు పట్టభద్రులు చేసిన దరఖాస్తుల సంఖ్య, వాటి పరిశీలన, తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అదనపు కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ఇప్పటి వరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో ఓటరుగా నమోదు కోసం 61041 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ఇంకా దరఖాస్తులు రానున్నాయని తెలిపారు. ఓటర్ల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా పోలింగ్ కేంద్రాలను పెంచే విధంగా ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలను పంపిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ, పరకాల ఈఆర్వోలు/ఆర్డీవోలు వెంకటేష్, డీఎస్. వెంకన్న, హనుమకొండ ఏఈఆర్వో/తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు రావు అమరేందర్ రెడ్డి, ఎండీ. నేహాల్, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మామునూరు విమానాశ్రయంను పరిశీలించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్



వరంగల్ ప్రతినిధి, నవంబర్ 5 (జనంసాక్షి): మామునూరు విమానాశ్రయాన్ని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మామునూరు విమానాశ్రయాన్ని సందర్శించారు. గురువారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ మామునూరు విమానాశ్రయం వరంగల్ ప్రజల చిరకాల ఆకాంక్ష అని అన్నారు.తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని, ఆంధ్రప్రదేశ్‌లో ఆరు విమానాశ్రయాలు ఉండగా తెలంగాణలో ప్రస్తుతం ఒకే విమానాశ్రయం ఉందని పేర్కొన్నారు.నిజాం కాలంలోనే వరంగల్‌లో విమానాశ్రయం నిర్మాణం జరిగిందని, అయితే కొన్ని కారణాల వల్ల అది ప్రస్తుతం వినియోగంలో లేకుండా పోయిందని అన్నారు. తిరిగి మామునూరు విమానాశ్రయం ప్రారంభం కానుండటం వరంగల్ ప్రజలకు సంతోషకరమైన విషయమని, ఈ ప్రాంత ప్రజల కల సాకారం కాబోతోందని తెలిపారు. తెలంగాణలో రోడ్లు, రైల్వేలు, ఆసుపత్రులు తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగంగా జరుగుతోందని తెలిపారు. మామునూరు విమానాశ్రయం అందుబాటులోకి వస్తే వరంగల్‌తో పాటు పరిసర జిల్లాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ప్రాంతీయ అభివృద్ధికి మరింత దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.గతంలో ప్రభుత్వ ఆసుపతుల సాధారణ ప్రసవాలకు గాను ఆపరేషన్ కి ప్రాధాన్యత ఇచ్చేవాళ్ళు, ప్రస్తుతం మన ఆడబిడ్డల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఆసుపత్రులలో నార్మల్ డెలివరీలను పూర్తిస్తున్నాం అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మామునూరు ఎయిర్పోర్ట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎయిర్పోర్ట్ లో భూమి కోల్పోనవారిలో ఎస్సీ 55 , ఎస్టీ1, బీసీ లు 214, ఓసి లు 60 మంది ఉన్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. ఎస్సీ ఎస్టీ లకు రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణకు ముందు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా అటవీ అధికారి నిఖిత, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న,అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్, డియార్వో విజయలక్ష్మి, వరంగల్ ఎయిర్‌పోర్ట్ అథారిటీ అధికారి నటరాజ్, ఆర్ అండ్ బి. ఎస్. ఇ. సురేష్ బాబు, ఎలక్ట్రిసిటీ ఎస్. ఇ ఆనందం ఆర్డీవో సుమ, ఖిలా వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ , సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం

పాల్గొన్న ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకులఅశోక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్



గోవిందరావుపేట నవంబర్05(జనం సాక్షి) :రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు గురువారం నాడు గోవిందరావుపేట మండలానికి చెందిన గ్రామాల వారికి ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కొత్త రేషన్ కార్డులను,స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్,ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ పాల్గొని అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల్లో బిఆర్ఎస్ పార్టీ ఒక్క రేషన్ కార్డు కూడా జారీ చేయలేదని కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండే అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తూ రేషన్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారని అన్నారు.రానున్న రోజుల్లో రేషన్ కార్డులు లేని అర్హులకు ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జోగా నాయక్,పన్నాల ఎల్లారెడ్డి,ఎమ్మార్వో రవీందర్, గోవిందరావుపేట మండల పార్టీ అధ్యక్షుడు పాలడుగుల వెంకటకృష్ణ, నాగమణి,వివిధ గ్రామాల సర్పంచులు,అధికారులు,సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌పీవీ టీకాతో గర్భాశయ క్యాన్సర్‌కు చెక్

● డిప్యూటీ డిఎంహెచ్ వో సుధీర్

వెంకటాపూర్(రామప్ప), నవంబర్ 05(జనం సాక్షి): గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఉద్దేశించిన హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిల్లోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వెంకటాపూర్ మండలం లోని జవహర్‌నగర్ గ్రామంలో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఆర్. సుధీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రెండో విడతలో భాగంగా 45 మంది బాలికలకు టీకా వేయగా, దీంతో ఇప్పటివరకు మొత్తం 130 మంది బాలికలకు వ్యాక్సినేషన్ పూర్తి చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ.. మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కు హెచ్‌పీవీ వైరస్ ప్రధాన కారణమని తెలిపారు. మహిళలను



వేధిస్తున్న క్యాన్సర్లలో ఇది రెండో స్థానంలో ఉందన్నారు. ములుగు జిల్లాలోనే సుమారు 3 వేల మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారని చెప్పారు. 14 నుంచి 15 ఏళ్ల వయసులో ఈ టీకా వేయించుకుంటే భవిష్యత్తులో ఈ ప్రాణాంతక వ్యాధి బారిన పడకుండా రక్షణ పొందవచ్చని వివరించారు. బాలికల ఆరోగ్య భవిష్యత్తు కోసం ప్రతి తల్లిదండ్రి ముందుకు వచ్చి టీకా వేయించాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ నాగ అణేష్ మాట్లాడుతూ.. ఈ టీకా తీసుకోవడం ద్వారా క్యాన్సర్ ముప్పును 90 శాతానికి పైగా నివారించవచ్చన్నారు. ఇది సురక్షితమైనదని, దీర్ఘకాలిక ప్రయోజనాలను అందిస్తుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, విద్యార్థినులు ఎలాంటి సందేహాలకు తావివ్వకుండా టీకా వేయించుకోవాలని, భవిష్యత్ ఆరోగ్య భద్రతకు ఇది ఎంతో అవసరమని కోరారు.ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మాడిశెట్టి శ్రీనివాస్, జిల్లా మాస్ మీడియా అధికారి సంపత్, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ దేవి లక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు ఫాతిమా, స్వర్ణలత, రమణమ్మ, మోతీలాల్, ఆశా కార్యకర్త షహీదా పాల్గొన్నారు.

ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

ప్రతిరోజూ దినపత్రిక చదవాలని అభ్యర్థులకు సూచిస్తూ, సమకాలీన అంశాలపైనా అవగాహన కల్పించాలని శిక్షకులకు తెలిపారు. తమకు అన్నీ తెలుసనే భావనకు తావివ్వకుండా నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోవాలని అన్నారు. ఉద్యోగం సాధించిన తర్వాత ఉన్నత పోస్టుల కోసం కూడా ప్రయత్నించాలని సూచించారు. సమస్యలు శాశ్వతం కావని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి తమ లక్ష్యాలను, కుటుంబాల ఆశలను నెరవేర్చాలని కోరారు. అభ్యర్థులందరూ పోలీసు యూనిఫాం ధరించి, తాము పుట్టి పెరిగిన ప్రాంతంలో సేవలందించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న యువత నేర్చుకున్న నైపుణ్యాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని మంత్రి సూచించారు. ఆసక్తి ఉన్న రంగంలో నైపుణ్యం పెంచుకొని, సొంతంగా ఉపాధి పొందే దిశగా ముందుకు సాగాలని తెలిపారు. శిక్షణను శ్రద్ధగా పూర్తి చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ వైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రఘు, జేడీఎం కొండలరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల అరెస్టులు అప్రజాస్వామికం



నల్లబెల్లి, నవంబర్ 05 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమ కారులను అర్ధరాత్రి అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి అన్నారు. గురువారం మండలానికి చెందిన పలువురు ఉద్యమకారులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ....ఉద్యమకారుడు మరణిస్తే నిరసన తెలిపే హక్కు కూడా లేదా? తెలంగాణ కోసం పోరాడిన వారు తీవ్రవాదులా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, బచ్చన్నపేట పీఏసీఎస్ డైరెక్టర్ లక్ష్మణ్ గౌడ్ ప్రభుత్వ హామీలు అమలుకాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన కేశవరావు కమిటీ పేరుతో కాలయాపన చేయడం సరికాదన్నారు. ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి, వారి సంక్షేమానికి ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని చేశారు.



ఇంకుడు గుంత పనులు ప్రారంభం

సూగూర్ వెంకటాపురం నవంబర్ 05(జనం సాక్షి) : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లో బర్ల గూడెం గ్రామ పంచాయతీ జెల్ల కాలనీ గ్రామం లో గురువారం ఉదయం ఇంకుడు గుంత పనులు సర్పంచ్ ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో ప్రారంభం చేశారు. లబ్ధిదారులు త్వరిత గతిన నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు మండల ఎంపిడివో ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ మౌనిక, వార్డు మెంబర్ మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రాంబాబు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

గ్రామీణ యువతకు కంప్యూటర్ విద్యతో ఉపాధి

మంత్రి సీతక్క

గోవిందరావుపేట (జనంసాక్షి) : మండలంలో గురువారం పసరలో విశ్వ ప్రగామి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి ఒక్కరికీ అవసరమని అన్నారు. యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించడంలో స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ ఆయా పోస్టు భర్తీ ప్రక్రియ ఆపాలి

● ఏ ఎన్ ఎస్ మండల అధ్యక్షులు వాసం నారాయణ

● గిరిజనాభాను పూర్తి స్థాయిలో పరిగణలోకి తీసుకోవాలి..

● పెసా గ్రామసభ తీర్మాణాన్ని గౌరవించాలి...



సూగూర్ వెంకటాపురం నవంబర్ 05(జనం సాక్షి): కొండాపురం అంగన్వాడీ ఆయా పోస్టు భర్తీ ప్రక్రియను పారదర్శకంగా భర్తీ చేయడం లేదని, 40 శాతం గిరిజనులు ఉంటే గిరిజనులకే కేటాయించాలని నిభందనలు ఉన్నప్పటికీ ఇతరులకు కేటాయించారని స్థానిక గిరిజనులు ఆందోళన చేపట్టినారు. అంగన్వాడీ పరిధిలో ఉన్న గిరిజనుల మొత్తం జనాభాను పరిగణలోకి తీసుకోలేదని, జనగనణ లో అవకతవకలు జరిగినట్టు కొండాపురం గిరిజనులు ఆరోపించారు. ఆయా పోస్ట్ భర్తీ ప్రక్రియ గిరిజనులతో నే చేయాలని పెసా గ్రామసభ తీర్మానం చేసి అధికారులకు ఇచ్చారని కొండాపురం గిరిజనులు తెలిపారు. రేపటి నుండి అంగన్వాడీ ఆయా పోస్టుల ఇంటర్వ్యూ లు ఉండడం తో కొండాపురం గిరిజనులు ఆదివాసీ నవనిర్మాణ సేన మండల అధ్యక్షులు వాసం నారాయణ ఆధ్వర్యంలో గురువారం వెంకటాపురం ఎంపీఓ బొగ్గ నారాయణకు వినతిపత్రం అందజేశారు. అనంతరం నారాయణ మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసీ చట్టాలకు భంగం వాటిల్లకుండా అధికారులు పని చేయాలనీ అన్నారు. కొండాపురం అంగన్వాడీ పరిధిలో ఉన్న గిరిజనులను మొత్తాన్ని పరిగణలోకి తీసుకోవాలని నారాయణ అన్నారు. ప్రస్తుతం ఆయా పోస్టు భర్తీ ప్రక్రియను నిలుపుదల చేసి నిబంధనలకు లోబడి మళ్ళీ రీ నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలోఏ ఎన్ ఎస్ జిల్లా కన్వీనర్ కుంజ మహేష్, జిల్లా ఉపాధ్యక్షుడు కంతి విజయ్,సోడి నరేష్, సోడి చందర్ రావు, దబ్బ కట్ల శివ, తాటి దినేష్, తాటి రవి, దబ్బ కట్ల శ్రావణి, ముర్రం పల్లవి, ముర్రం కార్తీక్, ముర్రం కన్నమ్మ, ముర్రం కమల, ముర్రం బుచ్చయ్య, ముర్రం నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలి

● జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో 100% లక్ష్యాలు సాధించాలి

● ఆరోగ్య కేంద్రం నిర్వహణ, రికార్డులను పరిశీలించిన జిల్లా వైద్యాధికారి



తాండూర్, నవంబర్ 05(జనం సాక్షి) : తాండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు, మందుల నిల్వలు, ల్యాబ్, మందుల రికార్డులు, ఆన్‌లైన్ రికార్డులను ఆయన నిశితంగా పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న సిబ్బందితో కలిసి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ... ప్రస్తుతం జాతీయ ఆరోగ్య మిషన్ వైద్య సిబ్బంది ధర్నాలో ఉన్నప్పటికీ, ప్రజలకు వైద్య సేవలు అందడంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా జాతీయ టీకాల కార్యక్రమంలో భాగంగా అందుబాటులో ఉన్న ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బందితో వ్యాక్సినేషన్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని, టీకాలు వేసే సమయంలో ప్రజలకు తగిన అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. టీబీ వ్యాధిగ్రస్తులను త్వరగా గుర్తించి, వారి వివరాలను 'నిశ్చయ్ పోర్టల్' లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని, అలాగే క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను సక్రమంగా అందజేయాలని సూచించారు. గర్భవతుల నమోదు వంద శాతం జరగాలని, ఆసుపత్రి ప్రసవాలు పెంచేలా చూడాలని, ఇందుకోసం 'అమ్మఒడి' అంబులెన్స్ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా గ్రామ పంచాయతీ సర్పంచులు, సిబ్బంది సహకారంతో గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలి. ప్రజల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'స్వచ్ఛభారత్' కార్యక్రమాన్ని నిర్వహించి, రోగులకు మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను నిరంతరం ప్రజల్లోకి తీసుకెళ్తూ, వారిలో అవగాహన కల్పిస్తూ ఉండాలని జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లును జిల్లా వైద్యాధికారి ఆదేశించారు. ఈ తనిఖీ, సమీక్షా కార్యక్రమంలో తాండూర్ వైద్యాధికారి డాక్టర్ ఝాన్సీ, సీహెచ్ఓ జయ మేరీ, పర్యవేక్షకులు రమాదేవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మండల స్థాయి సమీక్ష



సూగూర్ వెంకటాపురం నవంబర్ 05(జనం సాక్షి): ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ప్రత్యేక అధికారి డి. సంజీవరావు అధ్యక్షతన వెంకటాపురం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ..ఏలినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వి.బి.జి. రామ్ జీ పథకం ద్వారా ఉపాధి పనులను విస్తృతంగా చేపట్టి ప్రజల వలసలను అరికట్టాలని తెలిపారు. ప్రజలకు స్వల్పకాలిక పంటల సాగును ప్రోత్సహించాలని , ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి చేనుకు పంట కుంట, ప్రతి గ్రామానికి ఊట కుంట ఏర్పాటు చేసే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్, మండల పంచాయతీ అధికారి బొగ్గ నారాయణ, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, గౌరవ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.